RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 144 గురువారం, జూలై 11, 2024 పేజీలు : 4

### ఆ వార్తలు రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలి: హైకోర్టు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ పై సిజె ధర్మాసనం విచారణ చేపట్టింది. జడ్జిలు, వాళ్ల కుటుంబ సభ్యుల పేర్లు మీడియాలో ప్రసారం చేయొద్దని ధర్మాసనం పేర్కొంది. కొన్ని పత్రికలు జడ్జి పేరు, మొబైల్ నంబర్ ప్రచురించినట్లు హైకోర్టు తెలిపింది. ఫోన్ ట్యాపింగ్ పై మీడియా సంయమనం, బాధ్యతో వ్యవహరించాలని, ఫోన్ ట్యాపింగ్ కేసు వార్తలు రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేశారని. అందుకే ప్రస్తుతానికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలనుకోవడం లేదని వివరించింది.

## ఓయూలో మీడియాపై
# పోలీసుల దాడి

హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం మెయిన్ లైబ్రరీ వద్ద మీడియా ప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారు. డిఎస్‌సి అభ్యర్థుల ఆందోళనను కవరేజీ కోసం వెళ్ళిన రిపోర్టర్ పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు. విలేకరి చొక్కాపట్టుకొని లాక్కెళ్ళారు. తను జర్నలిస్టునని, తన పని తాను చేసుకుంటున్నానని, మీ పని మీరు చేసుకోవాలని చెబుతున్నా పట్టించుకోకుండా పోలీసులు ఆ రిపోర్టర్‌ను బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించి పోలీసులు తమ పైత్యాన్ని ప్రదర్శించారు.



**పోలీసుల వైఖరి దారుణం : టిజెఎఫ్**

ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలను కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును టిజెఎఫ్ తీవ్రంగా ఖండించింది. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు వార్తలు కవర్ చేయడానికి వెళ్తే పోలీసులు అరెస్ట్ చేయటమేంటని ప్రశ్నించింది. కనీసం మీడియా ప్రతినిధులు అనే సోయి లేకుండా పోలీసులు వ్యవహరించిన తీరు చూస్తుంటే, మీడియా స్వేచ్ఛను కాలరాయడమే అవుతుందని విమర్శించింది. అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పల్లె రవికుమార్ గౌడ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం మహేంద్ర డిమాండ్ చేశారు.




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు శుభవార్త అందించారు. రైతు రుణమాఫీపై ఆయన కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి మరోసారి రైతులకు ధీమా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఇదేమాట చెబుతున్నానని, రైతులకు రుణమాఫీ పూర్తి చేసే వరకు ఇదే మాట మీద ఉంటానని ఆయన వెల్లడించారు. దీనిపై మరో రెండ్రోజుల్లో రుణమాఫీ విధి,విధానాలను ప్రకటించుతామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతు రుణమాఫీ అమలు కోసం అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు.
మార్గదర్శకాలు ప్రకటించిన వాటికి అనుగుణంగా అర్హుల జాబితాను సిద్ధం చేస్తామన్నారు. ఇక రైతుల రుణాలు మాఫీ చేయడానికి రోజులే మిగిలుందని రోజుల వ్యవధిలోనే ఇది జరిగిపోతుందని ఆయన తెలిపారు. అలాగే రుణమాఫీ కోసం 32 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో రూ. 10 వేల కోట్లను సిద్ధం చేశామని ఆయన ట్విట్టర్ వేదికగా తెలిపారు.

# మోడీకి రష్యా అత్యున్నత పౌర పురస్కారం



రష్యా: భారత ప్రధాని నరేంద్ర మోడీకి రష్యా నుంచి అత్యున్నత పౌర పురస్కారం లభించింది. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సబంధాలను పెంపొందించడానికి కృషి చేసిన ప్రధాని మోడీకి తమ దేశానికి చెందిన అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్‌ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళవారం అధికారికంగా ప్రదానం చేశారు. క్రెమ్లిన్‌లోని సెయింట్ ఆండ్రూ హాలులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోడీకి అ పురస్కారాన్ని పుతిన్ అందచేశారు. 2019లో ఈ అవార్డును రష్యా ప్రకటించింది. ఈ పౌర పురస్కారానికి ఎంపికైన తొలి భారత నాయకుడు నరేంద్ర మోడీ కావడం విశేషం. 1698లో అ వార్డును నెలకొల్పారు. ఏసు క్రీస్తు ముఖ్య శిష్యుడైన సెయింట్ ఆండ్రూ గౌరవార్థం ఈ అవార్డును అపరాజు జార్ పీటర్ ది గ్రేట్ నెలకొల్పారు. కాగా..రష్యా అత్యున్నత పౌర పురస్కారం తనకు లభించడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డుకు తనను ఎంపిక చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ రంగాన్ని
# కాపాడుకుంటాం

ఖమ్మం: రైతు భరోసా పథకం అమలు కోసం ఉమ్మడి పది జిల్లాల రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటు న్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మంలో జరిగిన రైతు భరోసా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భట్టి ప్రసం గించారు. రైతు భరోసా విధానాలు రూపొందించిన తరువాత రైతులకు సాయం చేయస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కేంద్రం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశం పెట్టలేదని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని భట్టి స్పష్టం చేశారు.




వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రైతులకు రుణమాఫీ కూడా చేస్తామని భట్టి చెప్పారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో రైతు భరోసా పథకం పై ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులతో విస్తృత సాయి సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో... భారీగా ఐపీఎస్‌లు బదిలీ

హైదరాబాద్: తెలంగాణలో మరోసారి భారీగా ఐపీఎస్‌ల బదిలీ అయ్యారు. కొత్త డీజీపీగా జితేందర్ బాధ్యతలు చేపట్టిన కాసేపటికే 15 మంది ఐపీఎస్‌లు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. హైదరాబాద్ జోన్ ఐజీగా సత్యనారాయణ, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి తదితరులు వివిధ శాఖలకు బదిలీ అయ్యారు.




## తెలంగాణ డిజిపిగా...
# జితేందర్ నియామకం



హైదరాబాద్: తెలంగాణ డిజిపిగా సీనియర్ ఐపిఎస్ అధికారి జితేందర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన డిజిపి హొదాలోనే హొంశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అదేవిధంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన స్థానంలో హొంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రవి గుప్తాను బదిలీ చేశారు. జితేందర్ 1992 ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. డిజిపి జితేందర్ స్వస్థలం పంజాబ్ లోని జలంధర్ ప్రాంతం. గతంలో నిర్మల్, బెల్లంపల్లి ఎఎస్ పిగా సేవలందించారు. మహబూబ్ నగర్, గుంటూరు ఎస్పిగా జితేందర్ పని చేశారు. ఆయన సిబిఐలో పని చేయడంతో పాటు గేహౌండ్స్ బాధ్యతలు కూడా నిర్వహించారు. తెలంగాణ డిజిపిగా నియమితులైన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా సీనియర్ ఐపిఎస్ అధికారి జితేందర్ కలిశారు. వచ్చే సంవత్సరం సెప్టెంబర్ వరకు ఆయన పదవీలో ఉండనున్నారు.

## శంభూ బారికేడ్లు తొలిగించండి...
# హర్యానాకు హైకోర్టు ఆదేశాలు

పంజాబ్ హర్యానా : రైతుల ఆందోళన నేపథ్యంలో శంభూ సరిహద్దులలో నెలకొల్పిన బారికేడ్లను తొలిగించాలని పంజాబ్ హర్యానా హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వానికి బుధవారం ఆదేశాలు వెలువరించింది. అప్పట్లో పంజాబ్ రైతులు చలో ఢిల్లీ ఉ ద్యమంలో భాగంగా రాజధానికి తరలివెళ్లకుండా అంబాలా సమీపంలోని శంభూ వద్ద ముళ్లకంచెలు, ఇనుపరాడ్లతో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 13 నుంచి రైతులు అక్కడనే మకాం వేసుకుని ఉన్నారు. ఈ క్రమంలో బారికేడ్లను వారం రోజులలో తొలిగించివేయాలని హైకోర్టు తెలిపింది. బ్లాకేడ్ చెల్లనేరదని పేర్కొంటూ పలు పిటిషన్లు రైతాంగ సమస్యల నేపథ్యంలో దాఖలు అయిన నేపథ్యంలో హైకోర్టు రూలింగ్ వెలువడింది. బ్లాకేడ్ తొలిగింపు తరువాతి పరిణామంలో తమ తదుపరి కార్యాచరణను ఖరారు చేసుకునేందుకు రైతు సంఘాలు ఈ నెల 16న సమావేశం కానున్నాయి. హైవేలపై ఎటువంటి అడ్డంకులు ఉండరాదనే ఆదేశాలు రావడంతో రైతు సంఘాల ఢిల్లీ ఆందోళన తిరిగి ఉధృతం అయ్యేందుకు వీలేర్పడింది.




# అంగన్వాడి చిన్నారులకు త్వరలో యూనిఫాంలు : మంత్రి సీతక్క

హైదరాబాద్: సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి దానసరి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, అందిస్తున్న సేవలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా 'అమ్మ మాట- అంగన్ వాడీ బాట' పేరుతో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆమె సూచించారు. తొలి ఒడి అమ్మ అయితే.. మలి ఒడి అంగన్‌వాడీ కేంద్రాలే అని మంత్రి అన్నారు. చిన్నారులకు ఆరోగ్యం, పోషకాహారం, భద్రత కల్పించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేయాలి అని అన్నారు. పిల్లల భద్రత మన బాధ్యత అనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కలిగించేలా అంగన్‌వాడీ కేంద్రాలు కృషి చేయాలని తెలిపారు. ఇక అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు త్వరలో యూనిఫాంలు అందజేయబోతు న్నామని తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సరుకులు అందేలా జిల్లా సంక్షేమాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాసిరకం సరుకులు అందితే అంగన్‌వాడీ టీచర్లు తిరస్కరించాలన్నారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దత్తత ప్రక్రియను కూడా సులభతరం చేసినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ సమీక్షలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీహార్‌లో కూలిపోయిన మరో వంతెన

**పాట్నా:** బీహార్‌లో బుధవారం మరో వంతెన కూలిపోయింది. గడచిన మూడు వారాల కాలంలో వంతెన కూలిపోవడం ఇది 13వ ఘటన. బుధవారం తెల్లవారుజామున సహర్సా జిల్లాలోని మహిషి గ్రామం వద్ద వంతెన కూలిపోయినట్లు అధికారి ఒకరు తెలిపారు. అది చిన్న వంతెనో లేక కాజ్‌వేనో కావచ్చని, ఘటనా స్థలానికి అధికారులు తరలి వెళ్లారని, మరింత సమాచారం కోసం ప్రయత్నిస్తున్నామని అదనపు కలెక్టర్(సహర్సా) జ్యోతి కుమార్ తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా మరణించిందీ లేక గాయపడిందీ వంటి వివరాలు తెలియరాలేదు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని సివాన్, శరణ్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్‌తోసహా వివిధ జిల్లాలలో వంతెనలు కూలిపోయిన ఘటనలకు సంబంధించి 15 మంది ఇంజనీర్లను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

# సంపాదకీయం

### కార్మిక హక్కుల కోసం బిజెపి

## సర్కారుతో ఢీ...!

కేంద్రంలో బిజెపి తిరిగి అధికారం చేపట్టింది. అయితే ఇది సంకీర్ణ ప్రభుత్వమని మరువకూడదు. పార్లమెంట్ ప్రథమ సమావేశాలు ముగిశాయి. కేంద్ర క్యాబినెట్ తయారు చేసిన రాష్ట్రపతి ప్రసంగం, చర్చ జరిగాయి. ఉత్తర భారతదేశంలో కార్మిక–కర్షక పోరాటాల ఫలితంగా బిజెపికి లోక్‌సభలో 63 స్థానాలు తగ్గాయి. అయోధ్య రామ మందిరం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గం 'ఫైజాబాద్'లో బిజెపి ఓటమి ప్రతిపక్షాలకు నైతిక విజయం. ఎన్నికల తంతు ఏకపక్షంగా సాగింది. పెట్టుబడిదార్లు ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపికి రూ. వేల కోట్లు సమర్పించారు. ప్రతిపక్షాల కంటే బిజెపి అనేక రెట్లు ఎక్కువగా డబ్బు ఖర్చు చేసింది. మోడీతో సహా ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు చేసిన బిజెపి నాయకులను ఎన్నికల కమిషన్ అదుపులో పెట్టలేదు. ప్రధాన మీడియా బిజెపికి బాకాగా మారింది. ఈ ఆటంకాలు లేకుంటే బిజెపి గ్యారెంటీగా ప్రతిపక్షంలో ఉండేది. ఏమైనా ఈ ఎన్నికల్లో బిజెపి బలం తగ్గింది. ప్రతిపక్షాల బలం పెరిగింది. బలహీనమైన బిజెపిని థ కొట్టడానికి ఇది సరైన సమయం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడే లేదని చెప్పడం అంటే తర్వాత తప్పదని అర్థం కాదా? సింగరేణి బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా తెలంగాణలో బిజెపి తప్ప మిగిలిన పార్టీలన్నీ పోరాటంలో ఉన్నాయి. జులై 10వ తేదీన దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే జరపాలని సిఐటియు పిలుపునిచ్చింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యావత్తు కార్మికవర్గానికి వర్తించే కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చింది. సంఘాలు పెట్టకుండా, సమ్మెలు చేయకుండా కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించాలని లేబర్‌కోడ్‌లు తెచ్చింది. లేబర్‌కోడ్‌లు అమలు చేయాలని ఉత్తర్వులివ్వడానికి ఇప్పటి వరకూ భయపడింది. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఉత్తర్వులు ఇవ్వడానికి దస్త్రం దులిపింది. స్కీం వర్కర్లను%ూ%అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విరమించాలి. విశాఖ స్టీల్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా ర్యాలీలు, సభలు జరుగుతాయి. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కార్మికవర్గం మొదటిసారి తమ గళం విప్పుతున్నది. బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పినా చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు వ్యవహరిస్తున్నది. 'చార్ సౌ పార్' 400 సీట్లు దాటుతాయని ప్రచారం చేసినా ప్రజా సమస్యలపై కార్మిక, కర్షక పోరాటాలు బిజెపిని ఓడించాయి. అయినా బిజెపికి జ్ఞానోదయం కాలేదు. అన్ని రంగాల్లో తమ పాత విధానాల కొనసాగింపే కన్పిస్తున్నది. కార్పొరేట్లకు అనుకూలత, కార్మిక రైతాంగంపై దాడి కొనసాగిస్తున్నది. గత పదేళ్లలో కార్పొరేట్లకు 17.4 లక్షల కోట్ల రాయితీలు కట్టబెట్టింది. జులై 2024–25 కేంద్ర బడ్జెట్‌లో మరెన్ని రాయితీలు కార్పొరేట్లకు బహుమానంగా ప్రకటిస్తారో చూడాలి. గత పదేళ్లలోనూ బడ్జెట్ ముందు కార్మిక సంఘాలు ఇచ్చిన సూచనలన్నింటిని కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఒక్క సలహాను కూడా వినలేదు. పైగా అధికారంలోకి వచ్చిన వారంలోనే గత నెలలో ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని యజమానులకు భారీ రాయితీ ప్రకటించింది. ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడంలో 6 మాసాలు జాప్యం చేస్తే ఆ యజమానులపై విధించే 25 శాతం జరిమానాను 5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు సకాలంలో చెల్లించే యజమానులు కూడా రాబోయే కాలంలో పి.ఎఫ్ చెల్లించరు. దేశమంతటా పెన్షన్ కోల్పోయిన రిటైర్డ్ కార్మికులు తీవ్రంగా పోరాడుతున్నారు. అలాగే రైతులు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి సంబంధించి తమ ఎన్నికల ప్రణాళిక 'ప్రజా గళం'లో ప్రకటించినవిగాని, ఇతర బిల్డింగ్, ట్రాన్స్‌పోర్ట్, 50 లక్షల మంది కనీస వేతనాలుగాని, కాంట్రాక్టు రెగ్యులరైజేషన్‌గాని ఏ ఒక్క విషయాన్ని నేటికీ ప్రకటించలేదు. 'ప్రజా గళం'లో ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం. అయోధ్య రామ మందిరం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గం 'ఫైజాబాద్'లో బిజెపి ఓటమి ప్రతిపక్షాలకు నైతిక విజయం. ఎన్నికల తంతు ఏకపక్షంగా సాగింది. పెట్టుబడిదార్లు ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపికి రూ. వేల కోట్లు సమర్పించారు. ప్రతిపక్షాల కంటే బిజెపి అనేక రెట్లు ఎక్కువగా డబ్బు ఖర్చు చేసింది. మోడీతో సహా ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు చేసిన బిజెపి నాయకులను ఎన్నికల కమిషన్ అదుపులో పెట్టలేదు. ప్రధాన మీడియా బిజెపికి బాకాగా మారింది. ఈ ఆటంకాలు లేకుంటే బిజెపి గ్యారెంటీగా ప్రతిపక్షంలో ఉండేది. ఏమైనా ఈ ఎన్నికల్లో బిజెపి బలం తగ్గింది. ప్రతిపక్షాల బలం పెరిగింది. బలహీనమైన బిజెపిని థ కొట్టడానికి ఇది సరైన సమయం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడే లేదని చెప్పడం అంటే తర్వాత తప్పదని అర్థం కాదా? సింగరేణి బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా తెలంగాణలో బిజెపి తప్ప మిగిలిన పార్టీలన్నీ పోరాటంలో ఉన్నాయి.

# నియోజకవర్గం అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తానన్న: ఎంపీ ఈటెల

## - మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఈటెల రాజేందర్







**శామీర్ పేట, (గరుడ వార్త) :** మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం శామీర్ పేట మండలం అంతాపల్లి పరిధిలోని పుష్పా కన్వెన్షన్ హాల్లో మల్కాజ్గిరి నియోజకవర్గం బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఎంపీగా గెలిపించిన ప్రజలకు బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనను గెలిపించుకున్న ప్రజలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. దేశాభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందని, దేశ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యలన్నిటిపై దృష్టి సారించి ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వివరించారు. నియోజకవర్గాన్ని అంచలంచలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైసీపీని ప్రజలు సాగనంపారు

## - రామన్నగూడెం ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం:** ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని తన ఇష్టారాజ్యంగా ఖూనీ చేసి గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిన జగన్ సర్కార్ ను ప్రజలు చరిత్రలో నిలిచిపోయే విధంగా సాగనంపారని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని రామన్నగూడెంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయన మాట్లాడారు. ల్యాండ్, శాండు, మైను, వైను అని తేడా లేకుండా అన్ని రకాలుగా రాష్ట్రాన్ని దోపిడీ చేసిన జగన్ సిగ్గు లేకుండా నెల రోజులకే కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఆ విమర్శల్లో జగన్ విశ్వసనీయత తెలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పాలన ఉ ంటుందన్నారు. గత ప్రభుత్వంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అడ్డదిడ్డంగా దోచుకున్న కొట్టును తాడేపల్లిగూడెం నియోజకవర్గం చరిత్రలో ఈ ప్రత్యర్థి చవిచూడని భారీ ఓటమిని రుచి చూపించిన ఘనత నియోజకవర్గ ప్రజలకు దక్కుతుందన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానన్నారు. గత టిడిపి హయాంలో తాడేపల్లిగూడెం మండలాన్ని అభివృద్ధి చేసిన మాజీ జడ్పీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి)బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట బీమా శంకర్ రావు ( తాతాజీ) సహకారంతో ప్రజల అభీష్టం నెరవేరుస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామములో సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు హాజరయ్యారు.



# సిరుగుప్ప ఎమ్మెల్యే నాగరాజు చేతులమీదుగా కన్నడ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**కౌతాళం:** బళ్ళారి జిల్లా సిరుగుప్ప ఎమ్మెల్యే బి ఎం నాగరాజ చేతులమీదుగా క్షేత్ర శిక్షణ అధికారి గురప్ప ఆద్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర గడిభాగాన ఉన్న కన్నడ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది, కర్నూలు జిల్లా కౌతాళం,ఆదోని, హాలహర్వి మరియు హ్వాలగుంద మండలంలోని కన్నడ పాఠశాలలకు కన్నడ పుస్తకాలను అందించారు, కౌతాళం మండలానికి సంబంధించి కన్నడ పాఠశాలలో చదువుతున్న 7726 విద్యార్థులకు సుమారు 218466 రూపాయిల విలువ చేసే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు,ఆంధ్రలో ఉన్న కన్నడ పాఠశాలలకు ప్రతి సంవత్సరం ఉచితంగానే కన్నడ భాష పుస్తకాలను అందిస్తూ వస్తున్నారు,4 మండలాల ఉపాధ్యాయులు గౌరవ ఎమ్మెల్యే నాగరాజుగారికి మరియు శిక్షణ అధికారి గురప్ప గారికి శాలువా పూలమాలలతో సత్కరించారు,కార్యక్రమంలో హనుమంతప్ప,మూకప్ప,మల్లికార్జున,ఆయా కన్నడ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 80 ఎం వీ ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన విద్యుత్ ఉన్నతాధికారులు

**శామీర్ పేట, (గరుడ వార్త) :** మరింత నాణ్యమైన విద్యుత్తును అందించేందుకుగాను 80 ఎం వీ ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ ఉన్నతాధికారులు ప్రారంభించారు. బుధవారం శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట పరిధిలోని 132 కేవీ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన 80 ఎం వీ ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రారంభించారు. ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తుర్కపల్లి జీనోమ్ వాలీ, శామీర్ పేట మండలం, మూడు చింతల పల్లి మండలం, వేడ్చల్ మండలంలోని ఇండస్ట్రియల్, కమర్షియల్, గృహ విద్యుత్ వినియోగ దారులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట సబ్ డివిజన్ ఏడిఈ రమణారెడ్డి, అలియాబాద్ ఏఈ శ్రీనివాస్ గౌడ్, విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తూముకుంట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి





**శామీర్ పేట, (గరుడ వార్త) :** తూముకుంట మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని చైర్మన్ రాజేశ్వరరావు కోరారు. బుధవారం శామీర్ పేట మండలం తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రాజేశ్వరరావు అధ్యక్షతన కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి పార్టీలకతీతంగా కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. వచ్చే బోనాల పండుగ ఏర్పాట్లపై కౌన్సిలర్లతో చర్చ జరిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో అత్యధికంగా మొక్కలు నాటాలని చైర్మన్ కోరారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ కొరకు మున్సిపల్ ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్, డిప్యూటీ ఈ ఈ సునీత, ఆర్ ఐ భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రేణుక, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ , ఎస్ బి ఏ ఈ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి అంకాలప్పను ఘనంగా సన్మానించిన సచివాలయ సిబ్బంది

**తుగ్గలి:** మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శి అంకాలప్పను పెండేకల్ గ్రామ సచివాలయ సిబ్బంది బుధవారం రోజున ఘనంగా సన్మానించారు. పెండేకల్లులోని గ్రామ సచివాలయం నందు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లీలావతి,ఎంపీటీసీ పెద్ద రంగన్న,అట్ల గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బర్మా వీరేష్, వీఆర్వో వెంకట రాముడు పంచాయతీ కార్యదర్శి అంకాలప్పను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు,ప్రజల కొరకు చేసిన సేవలను గురించి వారు కొనియాడారు. ప్రతి ఉద్యోగస్తునికి పదవి విరమణలు సహజమేని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తిరిగి అన్న క్యాంటీన్ల పున:ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

ఆంధ్ర ప్రదేశ్ లో వచ్చే నెలలో అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం కాబట్టి.. ఆరోజు కొన్ని క్యాంటీన్లను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చే విషయాన్ని పరిశీలిస్తోంది. అయితే అధికారికంగా ప్రకటన మాత్రం రావాల్సి ఉంది. ఏపీ ప్రభుత్వం తొలి దశలో 183 క్యాంటీన్లు ప్రారంభించాలని టార్గెట్‌గా పెట్టుకుంది.. ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన క్యాంటీన్ భవనాలను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేసే పనిలో ఉన్నారు అధికారులు. దీనికి సంబంధించిన టెండర్లు పిలిచి పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో ప్రారంభించిన 183 క్యాంటీన్లను రూ.20 కోట్లతో మరమ్మతులు చేస్తున్నారు. అలాగే క్యాంటీన్లలో ఐవోటీ డివైజ్‌ల ఏర్పాటు చేయడంతో పాటుగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కోసం రూ.7 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రవ్యాప్తం గా 20 క్యాంటీన్లకు కొత్త భవనాల నిర్మాణం, పాత పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం మరో రూ.65 కోట్లను కూడా విడుదల చేశారు.

## పెన్షన్ పెంచి ఆత్మగౌరవం నింపిన టిడిపి : మరియ దాస్

శిరివెళ్ల :- మండల పరిధిలోని. చెన్నూరు గ్రామం : అవయవ లోపంతో జన్మించి సమాజంలో దివ్యాంగులుగా జీవనం సాగిస్తున్న వికలాంగులకు మూడు చక్రాల స్కూటర్లు పంపిణి చేసి ఆదుకోవాలని వికలాంగుల ఆదరణ సేవా సమిత్ జేఏసీ నాయకులు జజ్జూరి మరియదాసు, దేవరాజు,తదితరులు నంద్యాల ఎంపీ బైరెడ్డి గారిని కోరారు .మంగళవారం ఎంపి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో దివ్యాంగులను పట్టించుకోలేదని అన్నారు. గత ప్రభుత్వం వికలాంగులకు అరకొరగా చేతి కర్రలు మూడు చక్రాల స్కూటర్లు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నదని అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వికలాంగులకు పింఛన్ పెంచి వికలాంగుల్లో ఆత్మ గౌరవాన్ని పెంచిందని అన్నారు

==============================

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్:** కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను పర్యవేక్షించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు భద్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డీఓ కే మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాగిరం శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి ప్రతినిది నాంపల్లి శ్రీనివాస్, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

==============================

## చినతాడేపల్లి చెరువులు వేలం పాట

**తాడేపల్లిగూడెం:** తాడేపల్లిగూడెం మండలం చిన తాడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల మూడు చెరువులు సంబంధించి వేలంపాటలు గ్రామ సర్పంచ్ పిచ్చికుల రాజారావు మరియు గ్రామ పంచాయతీల విస్తరణాధికారి ఎం వెంకటేష్ గారి సమక్షంలో మూడు సంవత్సరముల కాల వ్యవధికి బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది ఈ చెరువులకు సంబంధించి డివిజనల్ పంచాయతీ అధికారి వారి కనీస ధరలు కొత్తచెరువు సంబంధించి 14 లక్షలు వడపు చెరువు సంబంధించి 16 లక్షల రూపాయలకి అంకుడు చెరువు సంబంధించి 20 లక్షల రూపాయలకి ఉత్తర్వులు రాగా కొత్తచెరువు 25 లక్షల రూపాయలకి వడపుచెరువు 29 లక్షల రూపాయలకి అంకుడు చెరువు 29 లక్షల 25 వేల రూపాయలకి బహిరంగ వేలం ద్వారా హెచ్చుపాట రావటం జరిగినది.

==============================

## గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ ద్రౌపదీ సమేత శ్రీ ధర్మరాజు స్వామి వారి వార్షిక తిరునాళ్లు ఈనెల 12వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శ్రీ ద్రౌపదీ సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక తిరునాళ్ళు కు సంబంధించి బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణాధికారి యన్.వి.యస్.యన్ మూర్తి సంయుక్తంగా గోడపత్రికల ను ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల ను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

==============================

## పురపాలక అవినీతి నెగ్గు తేలుస్తాం

**- మున్సిపాలిటీ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి**

**తాడేపల్లిగూడెం:** పురపాలక సంఘంలో జరిగిన అవినీతి ని బయట పెడతామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెళ్లే సమయానికి కొంతమంది అధికారులు, సిబ్బంది విధులు కు హాజరు కాకపోవడం పై సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా సిబ్బంది అలసత్వం వహించి ప్రజల సమస్యలు పెడ చెవిని పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ నారాయణతో ఇప్పటికే తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై ఎంక్వయిరీకి కోరామని తిన్న ప్రతి పైసా కట్టించేంతవరకు వదిలిపెట్టమని స్పష్టం చేశారు.

==============================

## బపారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: యు ఓ పి ఆర్ డి శ్రీనివాస శర్మ

**రుద్రవరం:** ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో పారిశుద్ధ్యం పట్ల కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని శ్రీరంగాపురం ,ఎల్లా వత్తుల సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. రక్షిత మంచినీటి సరఫరా చేసే ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రంగా కడిగించాలన్నారు. వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. పంచాయతీలకు సంబంధించిన ఇంటి పన్నులు, నీటి కొళాయిల పన్నుల సంబంధించి రిజిస్టర్ లను ఆయన తనిఖీ చేశారు. విధులకు సక్రమంగా హాజరు కాకపోతే కఠిన చర్యలు ఉ ంటాయన్నారు. మురికి నీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెందకుండావేస్ట్ ఆయిల్ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు.


# అధిక జనాభా దేశానికి వరమా....?



నేడు ప్రపంచ జనాభా 804 (8.04 బిలియన్లు) కోట్ల మైలురాయి దాటుతూ, భారతదేశ జనాభా 143 కోట్ల మార్కు దాటుతూ పరుగులు పెడుతోంది. భారత దేశ జనాభా 144 కోట్లతో ప్రథమ స్థానంలో ఉండగా, చైనా 143 కోట్ల జనాభాలో ద్వితీయ స్థానంలో, అమెరికా 33.7 కోట్లతో తరువాత స్థానంలో నిలుస్తున్నాయి. ప్రపంచ జనాభాలో 4.45 బిలియన్ల (అనగా 57 శాతం) వరకు 10 దేశాల్లోనే ఉందని గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ జనాభా ఒక బిలియన్ చేరడానికి 2 మిలియన్ల సంవత్సరాలు పట్టగా, 7 బిలియన్లు నమోదు కావడానికి 200 ఏండ్లు మాత్రమే తీసుకొందనే విషయం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 1955–65 మధ్య జనాభావృద్ధి రేటు సాలీన 1.8 శాతం ఉండగా, 1965–70 మధ్య 2.1 శాతం, 2010–15 మధ్య కాలంలో 1.2 శాతానికి పడిపోయింది. నేడు జనాభావృద్ధి రేటు ఏడాదికి 1.1 శాతం ఉ ండవచ్చని అంచనా. భూగ్రహపు సుస్థిర ఉనికి కోసం జనాభా 8 బిలియన్లు మాత్రమే ఉండాలని, ఈ మార్కు దాటినపుడు ధరణిపై అధిక జనాభా ఉన్నట్లు, ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉన్నట్లుగా భావించాలి. 2050 నాటికి ప్రపంచ జనాభా 9–10 బిలియన్లకు చేరవచ్చని ఐరాస అంచనా వేస్తూ హెచ్చరిస్తున్నది. ప్రపంచ జనాభా 8 బిలియన్లు దాటకుండా జాగ్రత్త పడాలని ప్రపంచ దేశాలను ఐరాస కోరుతున్నది. 1980ల్లో జననాల రేటు ఏడాదికి 139 మిలియన్లు, 2011లో 135 మిలియన్లు ఉండగా, మరణాల రేటు సాలీన 56 మిలియన్లుగా నమోదు అవుతున్నది. 2012 వివరాల ప్రకారం లింగ నిష్పత్తి 1000 పురుషులు : 900 మహిళలుగా ఉండడం ప్రమాదకరమని భావించాలి. భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో నిరక్షరాస్యత, ప్రజారోగ్య సమస్యలు, నిరుద్యోగం, అశాంతి, ఆర్థిక సామాజిక అసమానతలు, పేదరికం లాంటి పలు సమస్యలు ముడిపడి ఉంటాయి. 1804లో ప్రపంచ జనాభా ఒక బిలియన్ ఉండగా, 1927లో 2 బిలియన్లు, 1960లో 3 బిలియన్లు, 2000లలో 6 బిలియన్లు, నేడు 7.9 బిలియన్లుగా ఉన్నది. ప్రపంచ జనాభాలో 15 ఏండ్ల లోపు జనాభా 26.3 శాతం, 15–64 మధ్య వయస్కులు 65.9 శాతం, 65 ఏండ్లు దాటిన జనాభా 7.9 శాతం ఉన్నది. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం నేడు ప్రపంచ సగటు జీవితకాలం 72.81 ఏండ్లు (ఇండియా 69 ఏండ్లు) ఉంది. ప్రపంచ జనాభాలో 18.4 శాతం కడు పేదరికంలో, 12.3 శాతం పోషకాహార లోపంతో బతుకుతున్నారని విశ్లేషించబడింది. జనసాంద్రతలో సింగపూర్ (ఒక చదరపు కిమీకు 8,033 జనాభా) అగ్రస్థానంలో ఉండగా 10వ స్థానంలో (చదరపు కిమీ 420) ఇండియా ఉన్నది. జనాభా, జనసాంద్రత కలిపిన గణాంకాల ప్రకారం అన్ని దేశాల్లోకి భారత్ ప్రథమ స్థానంలో ఉన్నది. కరోనా మహమ్మారి ప్రళయ వేళ అలల తాకిడి తగ్గుతున్న సంతోష క్షణాల్లో 4వ అల విజృంభించవచ్చనే భయం నడుమ ప్రపంచ జనులు భయం, నిస్సహాయతలతో కాలం గడపడం జరుగుతున్నది. కరోనా లాక్‌డౌన్లు, కర్ఫ్యూలు, క్రమశిక్షణలతో 12 మిలియన్ల మహిళలు కుటుంబ నియంత్రణకు దూరం అయ్యారని తెలుస్తున్నది. 11 జూలై 1987న ప్రపంచ జనాభా 5 బిలియన్లు చేరిన వేళ ప్రపంచ బ్యాంకు అధికారి కె.సి. జచరియా సూచన మేరకు, జనాభా విస్ఫోటన ప్రతికూలతలను చర్చించడానికి ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 11 జూలై 1989 రోజు నుంచి ప్రతి ఏట 'ప్రపంచ జనాభా దినం' పాటించుట జరుగుతున్నది. జనాభా పెరుగుదలతో సంబంధం ఉన్న సమస్యలైన పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, లింగ అసమానతలు, మాతాశిశు మరణాలు, ఆరోగ్య సమస్యలు, లైంగిక అవిద్య, బాల్య వివాహాలు, బాలికల అవిద్య, పట్టణీకరణ, యస్‌టిడి వ్యాధులు, కుటుంబ నియంత్రణలో అవగాహన లేమి, మానవ హక్కుల ఉల్లంఘనలను అవగాహన కల్పించడానికి ఈ వేదికను ఉపయోగించు కోవడం జరుగుతున్నది. ప్రపంచ జనాభా ప్రతి ఏట 83 మిలియన్లు పెరుగుతూ, 2030 నాటికి 8.6 బిలియన్లు చేరవచ్చని అంచనా. ప్రపంచ జనాభా దినం–2024 నినాదంగా 'బి ప్రౌడ్ అండ్ కంట్రోల్ ది క్లౌడ్' అనే అంశాన్ని తీసుకున్నారు. జనాభావృద్ధిని అరికట్టుటలో సంతానోత్పత్తి రేటుతో పాటు పునరుత్పత్తి ఆరోగ్యం, మాతాశిశు సంక్షేమంపై దృష్టి సారించాలి. 144 కోట్ల జనాభా దాటిన ఇండియా ఇటీవలే చైనా జనాభాను దాటుతూ 1వ స్థానంలో నిలుస్తూ ఉకరలు వేస్తున్నది. ప్రపంచ జనాభాలో 17 శాతం జనాభా భారత్‌లోనే ఉన్నది. సగటు జీవిత కాలం పెరుగుతున్న ఈ ఆధునిక తరుణంలో జనాభావృద్ధి వేగంగా జరుగుతున్నది. జపాన్ లాంటి దేశాల్లో జనాభా క్రమంగా తగ్గుతున్నప్పటికీ ఇండియా లాంటి దేశాల్లో మాత్రం పెరుగుతోంది. అమెరికాతో పోల్చితే ఇండియాలో భూభాగం సగం కన్న తక్కువగా ఉన్నదని, జనాభాలో మాత్రం నాలుగు రెట్లు అధికంగా ఉంటూ పెద్ద సమస్యగా పరిణమిస్తుతున్నది. ప్రభుత్వాలు తీసుకున్న కుటుంబ నియంత్రణ పటిష్ట చర్యలతో పాటు ప్రజల ఆలోచనల్లో వచ్చిన మార్పులతో కూడా సాలీన జనాభావృద్ధి రేటు ఒక శాతం చేరడం లేదు. భారత్‌లో వేల గిరిజన తెగలు, వేల కులాలు, వందల భాషలు, పలు మతాలు ఉ న్నందున జనాభాను అరికట్టుటలో ఆశించిన ఫలితాలు సిద్ధించడం లేదు. దేశ జనాభా పెరిగిన కొద్దీ బాలిక/మహిళా సమస్యలు అనేక రెట్లు అధికం కావడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల సమాజానికి ఓ బహువ్యాధి లక్షణంగా గుర్తించబడింది. జనాభావృద్ధిని అరికట్టడానికి, నియంత్రించడానికి కుటుంబ నియంత్రణ కనీస అవసరంగా ప్రతి ఒక్క పౌరుడు భావించాలి. జనాభా విస్ఫోటనంతో ప్రత్యక్షంగా జరిగే నష్టాలను సామాన్య ప్రజలకు వివరించాలి. జనాభాను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. యువ ఇండియాలో 15–24 మధ్య వయస్సుగల యువత 19.1 శాతం, అనగా 23 కోట్ల ఉన్నారు. అత్యధిక యువత కలిగిన భారతం ప్రపంచానికి నైపుణ్య అండ కావాలి. యువతకు సరైన విద్య, నైపుణ్యాలను పెంపొందించడంతో దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు భారత్ నైపుణ్య వెలుగులు పరిచయం చేసే స్థితికి చేరాలి. అందరు యువతీ యువకులకు అత్యవసర శాస్త్రసాంకేతిక విద్యను కల్పిద్దాం.మన జనాభా బరువు కాదని, జాతి అభివృద్ధికి ఆదరువుతో పాటు కొండంత అండ కావాలని కోరుకుందాం.

# అభివృద్ధి కాముకులు అక్కిరాజు వాసుదేవరావు

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేళ్లచెర్వు శివారు వెంకట్రాపపురం నివాసి అక్కిరాజు వాసుదేవరావు. ఆయన కుటుంబం భూస్వామ్య కుటుంబం కావడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆయనను ఆయన తల్లిదండ్రులు కృష్ణా జిల్లాలో చదివించారు. అక్కడ ఆయన ఎస్ఎస్ఎల్‌సీ వరకు చదవి అంగ్లంలో మంచి పట్టు సాధించారు. 1962ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అక్కిరాజు వాసుదేవరావు సీపీఐ అభ్యర్థి డి.నరసయ్యపై 2,833 ఓట్లతో గెలుపొందారు. 1967ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి అక్కిరాజు వాసుదేవరావు సీపీఎం అభ్యర్థిగా పోటీ చేసిన డి.నరసయ్యపై 2,888ఓట్లతో గెలుపొందారు. 1978లో ఏర్పడిన కోదాడ నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అక్కిరాజు వాసుదేవరావు కాంగ్రెస్ఐ అభ్యర్థి కె.లక్ష్మణ్‌రాజుపై గెలుపొందారు. ఎంతో చైతన్యం కల్గిన హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాలకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన అక్కిరాజు వాసుదేవరావు నాటి రాజకీయాలకే వన్నె తెచ్చారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవెర్చడంలో ఆయన సఫలీకృతులయ్యారు. 1962 నుండి 72 వరకు వరకు రెండు సార్లు కాంగ్సెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే ఎన్నికై బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహా రావుల కేబినెట్ లలో మంత్రిగా పనిచేశారు. అనంతరం 1977 కోదాడ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం ఆయన 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కొంతకాలం తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. 1983 వరకు కోదాడ ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తరవాత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చినప్పటికీ స్థానిక పరిస్థితలను అవగతం చేసుకుని, తన శిష్యుడైన చింతా చంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఇప్పించిన త్యాగశీలి ఆయన. నేటి రాజకీయ నాయకులు పార్టీ టికెట్ల కోసం తన్నుకుంటున్న స్థితిలో ఆయనకు వచ్చిన టికెట్‌ను స్వచ్ఛందంగా వదులుకుని సమకాలిన రాజకీయాలకే వన్నె తెచ్చారు. ఆ నిర్ణయాన్ని కోదాడ ఎన్నికల బహిరంగ సభకు వచ్చిన మాజీ ప్రధాని, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ స్వయంగా బహిరంగ వేదిక పైనుంచే అభినందించారు.హుజూర్ నగర్ ప్రజలకిచ్చిన వాగ్దానం మేరకు కోదాడలో డిగ్రీ కళాశాలను ఆర్ట్సుఅండ్ సైన్స్ విభాగంతో ఏర్పాటు చేయించారు. తొలుత కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కళాశాలను ప్రారంభించారు. అనంతరం తన బంధువులైన కొండపల్లి రాఘవమ్మరంగారవు నుంచి 60ఎకరాల భూమిని విరాళంగా సేకరించి 1970లో కళాశాలను ఏర్పాటు చేశారు.



కళాశాలకు ఫౌండర్ చైర్మన్‌గా ఆయన కొనసాగారు. అదే విధంగా ఆయన కళాశాల అభివృద్ధికి అన్ని వర్గాలను భాగస్వామ్యం చేశారు. ఆ కళాశాల ద్వారా ఎందరో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఐఎఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ కళాశాలకు, కళాశాల విద్యార్థులకు ఒక ప్రత్యేక స్థానం ఉండేది. నియోజకవర్గ పరిధిలో వంద గ్రామాలకు ఒకే సారి విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత కూడా ఆయనకు ఉన్నదని చెపుతారు. నియోజకవర్గంలో రహదారులను ఏర్పాటు చేయడంలో ఆయన కృషిచేశారు. కనీస రహదారి లేని గ్రామాలకు మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు రహదారి సౌకర్యాలు కల్పించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ద్వారా హుజూర్‌నగర్, కోదాడ రెండు నియోజక వర్గాలకు సంబంధించిన అనేక గ్రామాలను కలుపుతూ రోడ్లు వేయించారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషిచేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయన హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలకు సాగర్‌నీటిని తీసుకొచ్చేందుకు చేసిన కృషి ఇప్పటికీ ఆయా ప్రాంతాల ప్రజలు కొనియాడుతారు. పీవీ నర్సింహారావు మంత్రి వ ర్గంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన ఆ యన అప్పటి కాలువల ఏర్పాటులో ఎంతో కృషిచేశారు. రాజకీయంగా ఆయన రాష్టంలో మంచి గుర్తింపు తెచ్చుకుని జాతీయ నాయకులతో మంచి సత్సంబంధాలను కొనసాగించారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కోదాడకు వచ్చిన సందర్భముగా ఆయనను అభినందించి కేంద్రంలో ఆయన సేవలు వినియోగించు కుంటామని చెప్పారు. అనంతరం ఆమె హత్యకు గురికావడంతో రాజకీయ జీవితానికి అవరోధం ఏర్పడింది. పీవి నర్సింహారావుకు బంధువు, అత్యంత ఆత్మీయుడు అయన వాసుదేవరావుకు మారుతున్న రాజకీయ పరిణామాలతో రాజకీయ జీవితానికి విఘాతం కల్గింది. ఆప్కాబ్ చైర్మన్, ఖాధీ భాగ్యనగర సమితి చైర్మన్ ఆయన కొనసాగారు. జాతీయ స్థాయిలో ఆయనకు మణిశంకర్ అయ్యర్ తదితర ఆనాటి నాయకులతో సత్సంబంధాలు ఉండేవి. రాష్ట్రంలో నాటి నాయకులు, సినిమా పరంగా ఎన్టీరామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సి నారాయణరెడ్డి, దాశరథిలతో సంబంధాలను కొనసాగించారు. రాష్ట్రానికి జాతీయ నాయకులు ఎవరు వచ్చినా వారి ప్రసంగాలను ఆయనే అనువదించే వారు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కాలంలో అసెంబ్లీలో పలు సమస్యలపై ఆంగ్లలో మాట్లాడుతుంటే సభ ఆసాంతం ఆలకించేదని నాటి తరం నాయకులు అనుకుంటూ ఉండేవారు. 1983 వరకు కోదాడ ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తరవాత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చినప్పటికీ స్థానిక పరిస్థితలను అవగతం చేసుకుని, తన శిష్యుడైన చింతా చంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఇప్పించిన త్యాగశీలి ఆయన. నేటి రాజకీయ నాయకులు పార్టీ టికెట్ల కోసం తన్నుకుంటున్న స్థితిలో ఆయనకు వచ్చిన టికెట్‌ను స్వచ్ఛందంగా వదులుకుని సమకాలిన రాజకీయాలకే వన్నె తెచ్చారు.ల ఆ నిర్ణయాన్ని కోదాడ ఎన్నికల బహిరంగ సభకు వచ్చిన మాజీ ప్రధాని, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ స్వయంగా బహిరంగ వేదిక పైనుంచే అభినందించారు.

గరుడ వార్త



# బియస్ఎన్ఎల్‌పై కేంద్రం చిన్నచూపు

కేంద్రంలో మోడీ మూడో సారి పీఠం మీద కుదురుకున్న కొద్ది రోజులకే ప్రైవేట్ టెలికం కంపెనీలు మొబైల్ రీఛార్జి ధరలను భారీగా పెంచి, ప్రజలపై 20 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపాయి. ఈ భారాల మోతకు తొలుత జియో ఉపక్రమించగా, ఎయిర్‌టెల్, వొడా దానిని అనుసరించాయి. అయితే నిర్వహణ వ్యయానికి తగ్గట్టుగా ధరలను పెంచడం అనివార్యమైందని అవి బయటికి ప్రకటించినా జనం మొబైల్ అవసరాన్ని లాభాల మూటలుగా మార్చుకోవడమే వాటి అసలు ఉద్దేశం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో 20,607 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించగా, ఎయిర్‌టెల్ 7,467 కోట్ల రూపాయల లాభాన్ని వెనకేసుకొంది. అయినా ఈ కంపెనీల ధనదాహం తీరలేదు. దేశంలో మొబైల్ ఫోన్లను వాడుతున్న కోట్ల మంది నుంచి తలో కొంత అదనంగా పిండుకున్నా వేల కోట్లను సులభంగానే గడించవచ్చునని గట్టిగా నిర్ణయించుకున్నాయి. బయటికి పరస్పరం పోటీదారులమన్నట్టు పోజులిస్తూ ఛార్జీల వడ్డనలో మాత్రం కూడబలుక్కునే వ్యవహరించాయి. ఒకే తరహాలో టారిఫులను పెంచి, వినియోగదారుల నెత్తిన భారాలు మోపాయి. రిలయన్స్ జియో తన టారిఫ్‌ను 12 నుండి 25 శాతం మధ్య పెంచగా, ఎయిర్‌టెల్ 11 నుండి 21 శాతం మేర హెచ్చించింది. ఎక్కువ మంది అనివార్యంగా వాడే ప్లాన్ల మీద తెలివిగా భారాలను వడ్డించాయి. కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత వైఖరి, కార్పొరేట్లకు దోచిపెట్టే ధోరణీ ఈ ప్రొవైడర్ల దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నాయి. ప్రైవేట్ టెలికం కంపెనీలు రంగంలోకి రాకముందే దేశంలో మూలమూలకీ విస్తరించిన ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్). కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాని కాళ్లకు బంధనాలు వేసి, కుట్రపూరితంగా కూలదోసి, కార్పొరేట్ కంపెనీలకు రకరకాల రాయితీలతో, అవకాశాలతో విస్తరించే భూమికను ఏర్పరిచింది. బిఎస్ఎన్ఎల్ తన సేవలను విస్తరించటానికి, సాంకేతిక శక్తిసామర్థ్యాలను పెంచుకోవటానికి ప్రయత్నించిన ప్రతిసారీ అడ్డంకులు కల్పించింది. బిఎస్ఎన్ఎల్ అనేది ఒక అసమర్థ సంస్థగా చిత్రీకరించే పనిని బిజెపి నాయకులే స్వయంగా చేపట్టి, ప్రచారం చేశారు. ఊరూరా నెట్‌వర్క్ ఉన్న సంస్థను, సాంకేతిక నిపుణులు ఉన్న సంస్థను అడుగడుగునా అవహేళన చేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా 3జి, 4జి, 5జి సేవల్లోకి వెళతామన్న ప్రతిసారీ అనుమతి నిరాకరించారు. 2016లో మోడీ నోట్ల రద్దు ప్రకటించి, డిజిటల్ చెల్లింపుల ప్రస్తావనను చర్చలోకి తెచ్చిన కొద్ది రోజులకే అంబానీ జియో వ్యూహాత్మకంగా రంగప్రవేశం చేసింది. ఆకర్షణీయమైన తక్కువ టారిఫ్ ప్రకటించి, కొద్దిరోజు ల్లోనే లక్షలాది మంది వినియోగదారులను గుప్పిట పట్టింది. జియో విస్తరణకు ఇంతగా సేవలందిస్తున్న మోడీ ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ సొంతంగా తన కాళ్ల మీద తాను నిలబడుతుంటే కర్కశంగా కత్తి ఝుళిపిస్తోంది. బిఎస్ఎన్ఎల్ హై స్పీడ్ డేటాను తన వినియోగదారులకు అందివ్వాలని ప్రణాళికలు వేసుకుంటే అందుకు అనేక విధాలుగా మోకాలడ్డింది. ప్రైవేట్ ప్రొవైడర్లు రెండు, మూడు దశలు ముందుకెళ్లిన తరువాతనే ఈ సంస్థకు మొదటి దశ సేవలకు అంగీకారం తెలిపే వైఖరిని అవలంబిస్తోంది. నాణ్యమైన సంస్థల నుంచి 4జి, 5జి నిర్వహణా పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం కొనుగోలు చేస్తామని బిఎస్ఎన్ఎల్ అభ్యర్థిస్తే ఏళ్ల తరబడి కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి అతీగతీ లేదు. ఈ ద్రోహపూరిత నిర్లక్ష్యం కారణంగా 2023 -24లోనే బిఎస్ఎన్ఎల్ 1 కోటి 80 లక్షల మంది వినియోగదారులను కోల్పోయింది. ఒక్క గత మార్చిలోనే 23 లక్షల 54 వేల మంది వైదొలిగారు. అదే నెలలో జియో 21 లక్షల 43 వేల మందిని, ఎయిర్‌టెల్ 17 లక్షల 5 వేల మందిని కొత్త కస్టమర్లుగా పొందాయి. బిఎస్ఎన్ఎల్ బలంగా ఉన్నప్పుడు నిజమైన రెగ్యులేటర్‌గా వ్యవహరించి, ప్రైవేట్ ప్రొవైడర్ల ధరలు అదుపులో ఉండటానికి కారణమైంది. క్రమేణా విస్తరణ కుంటుపడి, ప్రైవేట్ కంపెనీల విజృంభణకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ప్రజలకు ఈ భారాల మోత లేకుండా ఉండాలీ అంటే బిఎస్ఎన్ఎల్ 5జి సేవలతో బలంగా విస్తరించాలి. అందుకు కేంద్ర ప్రభుత్వం తగిన అనుమతులూ, సహాయ సహకారాలూ అందించాలి. ప్రైవేట్ టెలికం కంపెనీల ధరల దూకుడుకు కళ్లెం వేయటం బిఎస్ఎన్ఎల్ బలోపేతం కావటం ద్వారానే సాధ్యం.అయితే ఈ చార్జీలు పెంపుదల సామాన్య ప్రజలను తీవ్రంగా దెబ్బతీస్తుందనడంలో సందేహం లేదు. ప్రైవేట్ కంపెనీలు తమ టారిఫ్‌ను ఇంత భారీగా పెంచడానికి వారికి తమ లాభాపేక్ష తప్ప ఎటువంటి కారణం ఉండదు. ప్రజల సంక్షేమం వారికి అవసరమే లేదు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో 20,607 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించగా, అదే సమయంలో ఎయిర్ టెల్ 7467 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. అందువల్ల, సామాన్య ప్రజల నడ్డి విరగదిసి ఇటువంటి భారీ టారిఫ్ పెంపు పూర్తిగా అసంబద్ధంమైనది. టెలికాం రంగంలో బియస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థ ప్రవేశించిన తరువాతనే కమ్యూనికేషన్ ధరలు ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చినాయి. గతంలో బియస్ఎన్ఎల్ నుండి పోటీ కారణంగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ టారిఫ్‌లను పెంచకుండా తక్కువ ధరలకే ఇవ్వవలసి వచ్చినాయి. అయితే ఇప్పుడు సీన్ మారిపోయింది. ఆ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చేందుకు బియస్ఎన్ఎల్ కంపెనీకి గత 8 సంవత్సరముల నుండి 4జి, 5జి సర్వీస్‌లు ఇవ్వకుండా కేంద్రం ప్రభుత్వం అడ్డుకొన్నది. అందుకే, 2019 సంవత్సరంలో 80,000 మంది బియస్ఎన్ఎల్ ఉద్యోగులను విఆర్ఎస్ పేరు మీద తీసివేసింది. ఎన్నో ఆటుపోట్లు మధ్య బియస్ఎన్ఎల్ తన 4జి, 5జి సేవలను ఇప్పటి వరకు ప్రారంభించలేకపోయింది. ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాల కోసం బియస్ఎన్ఎల్ కి 4జి, 5జి సర్వీసులు కలిపించకుండా ప్రభుత్వం అడుగడుగునా అనేక అడ్డంకులను సృష్టించింది.

# ఆయుష్మాన్ భారత్ బీమా కవరేజీ పెంపు..?



ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్ 2024లో ప్రతిపాదనలు వెలువడే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.వచ్చే మూడేళ్లలో ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం..ఆయుష్మాన్ భారత్ ద్వారా అందించే వార్షిక కవరేజీని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలనే ప్రతిపాదన ఉంది. ఈ పథకాన్ని 70 ఏళ్లు పైబడిన వారికి విస్తరించాలని యోచిస్తున్నారు. వచ్చే మూడేళ్లలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని కేంద్రం పరిశీలిస్తోంది. దీనిపై రాబోయే బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్రం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (ఏబీ పీఎంజేఏవై)ను 12 కోట్ల కుటుంబాలకు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా కేటాయింపులను రూ.7,200 కోట్లకు పెంచింది. మరో రూ.646 కోట్లు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు కేటాయించారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో కొత్త ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే నేషనల్ హెల్త్ అథారిటీ రూపొందించిన అంచనాల ప్రకారం కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ.12,076 కోట్ల అదనపు భారం పడుతుంది. బడ్జెట్ రూపొందించడానికి ముందు ప్రభుత్వం వివిధ పరిశ్రమ వర్గాలను సంప్రదించింది. అందులో బడ్జెట్‌లో ఆర్థిక వనరులను పెంచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) డిమాండ్ చేసింది. ఆరోగ్యంపై ప్రభుత్వం తక్కువ ఖర్చు చేస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో ఐఎంఏ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా దేశ జీడీపీలో 1.1 శాతం నుంచి 1.6 శాతం మాత్రమే ఆరోగ్య సంక్షేమానికి కేటాయింపులు ఉన్నాయని తెలిపింది. వీక్షిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడానికి ఆరోగ్య రంగాన్ని ప్రోత్సహించాలని చెప్పింది. పరిశ్రమలు, విద్య, వ్యవసాయం వంటి ప్రాధాన్యతా రంగంగా ఆరోగ్య రంగాన్ని మార్చాలని సూచించింది.

# పదేళ్లలో భాగస్వామం మరింత బలోపేతమైంది

మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక నరేంద్ర మోడీ తొలిసారిగా విదేశీ పర్యటనకు బయల్దేరారు. 22వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మోడీ మాస్కో వెళ్లారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా రష్యా, ఆస్ట్రియాలో ఆయన ప్రయాణించనున్నారు. విదేశీ పర్యటనకు ముందు మోడీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు."నా స్నేహితుడు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సహకారం సహా అన్ని అంశాలు సమీక్షించడానికి ఎదురుచూస్తున్నా. ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయాలు పంచుకోబోతున్నాం" అని అన్నారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. గత పదేళ్లలో భారత్- రష్యా మధ్య ప్రత్యేక, విశేషమైన వ్యూహాత్మక భాగస్వామ్యం అభివృద్ధి చెందిందన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యం బలోపేతమైందన్నారు. రష్యాలోని ప్రవాస భారతీయులతో మాట్లాడేందుకు వేచి చూస్తున్నా అన్నారు. రష్యాలో చర్చలు జరిగిన తర్వాత ప్రధాని మోడీ ఆస్ట్రియాకు వెళ్లనున్నారు. 40



ఏళ్ల తర్వాత ఆస్ట్రియాలో భారతదేశ ప్రధాని పర్యటించనున్నారు. భారత్ కు ఆస్ట్రియా ధృడమైన, విశ్వసనీయ భాగస్వామి అని మోడీ అభివర్ణించారు. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాండెర్ బెల్లెన్, ఛాన్సిలర్ క్లార్ నెహమ్మర్ ను కలిసే అవకాశం లభిస్తుందన్నారు. గత 40 ఏళ్లలో ఆస్ట్రియాలో భారత ప్రధాని తొలి పర్యటన అని అన్నారు. ఆవిష్కరణ, సాంకేతికత సహా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు చర్చల కోసం ఎదురుచూస్తున్నా అని ఎక్స్ లో పేర్కొన్నారు.

# టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాకు షాకిచ్చిన మోడీ సర్కార్...



కృష్ణనగర్ టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై ఢిల్లీ పోలీసుల ఐఎఫ్ఎస్ఓ యూనిట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) చీఫ్ రేఖా శర్మపై మహువా మొయిత్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ న్యాయ్ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 79 కింద మొయిత్రాపై కేసు నమోదు చేసినట్లు డీసీపీ (పీఆర్వో) సుమన్ నల్వా తెలిపారు.మొయిత్రా వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన జాతీయ మహిళా కమిషన్ ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. జూలై 4వ తేదీ (గురువారం), హత్రాస్ లో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి రేఖా శర్మ వచ్చిన వీడియోను మొయిత్రా ఎక్స్ లో పోస్ట్ చేసింది. ఆ తర్వాత దాన్ని తొలగించింది. ఆ పోస్టులో 'ఓ వ్యక్తి గొడుగు పట్టుకొని శర్మ వెనుక నడుస్తున్నాడు.' మొయిత్రాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, 3 రోజుల్లో సమగ్ర కార్యాచరణ నివేదికను కమిషన్ కు తెలియజేయాలని ఎన్సీడబ్ల్యూ ఆదేశించింది. ఎన్సీడబ్ల్యూ తన ఫిర్యాదులో ఇలా పేర్కొంది. మొయిత్రా చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవి, గౌరవంగా జీవించే మహిళల హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది.

# క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా...



కీవ్: దాదాపు నాలుగు నెలల విరామం తర్వాత ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా క్షిపణులతో విరుచుకుపడింది. సోమవారం ఉదయం నుంచి పలు నగరాల్లోని మౌలిక వనరులు, విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా వివిధ రకాలైన 40 వరకు క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో కనీసం 31 మంది చనిపోగా మరో 154 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. కీవ్‌లోని చిన్నారుల ఆస్పత్రి సహా పలు నివాస ప్రాంతాలపై క్షిపణులు పడటంతో భారీగా పేలుళ్లు సంభవించాయి. పలు చోట్ల మంటలు వ్యాపించాయి. రాజధాని కీవ్‌లోని 10 జిల్లాలకు గాను ఏడు జిల్లాల్లో జరిగిన దాడుల్లో 14 మంది చనిపోగా పదుల సంఖ్యలో క్షతగాత్రులయ్యారు. మూడంతస్తుల నివాస భవనం పూర్తిగా ధ్వంసమైంది. మరో నగరం క్రివ్యి రిహ్‌లో 10 మంది ప్రాణాలు కోల్పోగా మరో 47 మంది గాయపడ్డారు. కీవ్‌లోని రెండంతస్తుల చిన్నారుల ఆస్పత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్, ఆపరేషన్ థియేటర్, ఆంకాలజీ విభాగం దెబ్బతిన్నాయి. ఆస్పత్రిలోని పదంతస్తుల ప్రధాన భవనం కిటికీలు, తలుపులు ధ్వంసమయ్యాయి. ఘటన నేపథ్యంలో ఆస్పత్రిలో వారందరినీ ఖాళీ చేయిస్తున్నారు. ఆస్పత్రిపై దాడిలో ఏడుగురు చిన్నారులు సహా 16 మంది గాయపడినట్లు మేయర్ విటాలి క్రిట్చ్‌కో చెప్పారు. ప్రాణ నష్టం వివరాలు తెలియాల్సి ఉందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా ప్రయోగించిన క్షిపణుల్లో ధ్వని కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించగల హైపర్‌సోనిక్ కింఝాల్ మిస్సైళ్లు కూడా ఉన్నాయని ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. మొత్తం 40 క్షిపణుల్లో 30 వరకు కూల్చి వేశామని, వీటిలో కింఝాల్ రకానివి 11 ఉన్నాయని పేర్కొంది. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు గల అవకాశాల్ని పరిశీలించేందుకు వాషింగ్టన్‌లో నాటో దేశాలు మంగళవారం భేటీ అవుతున్న వేళ రష్యా భారీ దాడులకు పూనుకుందని పరిశీలకులు చెబుతున్నారు. ఈ దాడుల్లో కనీసం 31 మంది చనిపోగా మరో 154 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. కీవ్‌లోని చిన్నారుల ఆస్పత్రి సహా పలు నివాస ప్రాంతాలపై క్షిపణులు పడటంతో భారీగా పేలుళ్లు సంభవించాయి. పలు చోట్ల మంటలు వ్యాపించాయి.

# శివాలయంలో దొంగలు పడ్డారు

**నంద్యాల:** నంద్యాల జిల్లా పాములపాడు మండలం కృష్ణారావుపేట శివాలయం లో అర్ధరాత్రి దొంగలు చోరీకి తెగబడ్డారు గుడి తాళాలను పగలగొట్టి ఏకంగా శివ, పార్వతుల పంచంలోహాల విగ్రహాలను అపహరించుకొని వెళ్లారు.అనంతరం పక్క గ్రామంలోని జూటూరులో జమ్ములమ్మ ఆలయ తాళాలు పగలగొట్టి హుండీ దొంగలించేందుకు ప్రయత్నించి వీలు కాకపోవడంతో వదిలేసి వెళ్లిపోయారు.గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పాములపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సిసికెమెరాల్లో నమోదైన దృశ్యలను,ఇతర క్లూ స్ ను సేకరించి విచారణ చేపట్టారు. ఇద్దరు యువకులు దొంగతనానికి పాల్పడినట్లు సిసి కెమెరాలో దృశ్యాలు నమోదయ్యాయి.సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

=======================

# చెరువులో వృద్ధురాలి మృతదేహం

**అవనిగడ్డ:** నాగాయలంక మండలం మర్రిపాలెం గ్రామంలో వృద్ధురాలు అనుమానాస్పద మృతి చెందింది. మృతురాలు బండ్రెడ్డి మోహినీ స్వరాజ్యలక్ష్మి (75)గా గుర్తించారు. దగ్గరలోని చెరువులో మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు.మృతురాలు ఒంటరిగా ఉంటోంది. ఒంటిమీద నగలు లేవని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ తెలిపారు.

# మోరంపూడి ఫ్లైఓవర్ ను పరిశీలించిన పురందేశ్వరి

**రాజమండ్రి:** రాజమండ్రి మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని మాజీ ఎంపీ. మురళీమోహన్ తో కలిసి. ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి పరిశీలించారు.. ఈ సందర్భంగా పురందరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ ఈ ఈ ఫ్లై ఓవర్ కు అనుమతులు తీసుకుని వచ్చింది మాజీ ఎంపీ మురళీమోహన్ సమయంలోనేనని స్పష్టం చేశారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం 100 కోట్లు ఖర్చు పెడుతుందని అన్నారు.

# అధ్యక్ష రేసులో కొనసాగుతా!



న్యూయార్క్: అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా తాను ఎట్టిపరిస్థితుల్లో తప్పుకోబోనని మరోసారి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ప్రెసిడెంట్ జో బైడెన్ తేల్చిచెప్పారు. అయితే జూన్ 27న జరిగిన అధ్యక్ష ఎన్నికల తొలి డిబేట్‌లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్.. అప్పటి నుంచి ఆయన అధ్యక్ష రేసు నుంచి దూరంగా ఉంటే బాగుం?టుందని పలువురు సూచించారు. కాగా, బైడెన్ తప్పుకుంటే ఉపాధ్యక్షురాల కమలా హారిస్ ప్రెసిడెంట్ ఎన్నికల బరిలో దిగుతారని ఊహాగానాలు వచ్చాయి. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను సమర్థవంతంగా ఎదుర్కొలేకపోయారు. ఆయన వృద్ధాప్యంతో ఇబ్బంది పడుతున్నారని దేశాన్ని ట్రంప్ నుంచి కాపాడాలంటే అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకోవాలని సొంతపార్టీ నేతలే బహిరంగంగా వ్యాఖానించటం గమనార్హం. అయితే తాజగా ఆయన మరోసారి స్పందిస్తూ ప్రెసిడెంట్ రేసు నుంచి వెనక్కి తగ్గనని స్పష్టం చేశారు. "నేను 2024 నవంబర్‌లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడించే సమర్థమైన వ్యక్తిని. నేను ప్రెసిడెంట్ రేసులోనే ఉంటాను. ప్రత్యర్థి రిపబ్లిక్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో తలపడతాను"అని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన డెమోక్రాట్లకు ఓ లేఖ విడుదల చేశారు. జూన్ 27 నాటి తొలి డిబేట్‌లో జోబైడెన్ తూలటం, మాట్లాడుతూ తడబడటం, వృద్ధాప్యంతో ఆలోచన సరళీ అదుపుతప్పటం స్పష్టంగా కనిపించింది. ఇక.. అప్పటి నుంచి ఆయన అధ్యక్ష రేసు నుంచి దూరంగా ఉంటే బాగుం?టుందని పలువురు సూచించారు. కాగా, బైడెన్ తప్పుకుంటే ఉపాధ్యక్షురాల కమలా హారిస్ ప్రెసిడెంట్ ఎన్నికల బరిలో దిగుతారని ఊహాగానాలు వచ్చాయి. మరోవైపు.. జో బైడెన్ గత పదిరోజులుగా ప్రచారం చేస్తున్నారు. ఓటర్లు, డెమోక్రటిక్ నేతల మద్దతూ కూడగట్టుకుంటున్నారు.

# బీపీతో పాటు బోలెడు రోగాలకు కొత్తిమీరతో చెక్...




మన వంటింట్లో దొరికింది ఆకుకూరల్లో కొత్తిమీర కూడా ఒకటి. ఈ కొత్తిమీరను మనం నిత్యం వినియోగిస్తూనే ఉంటాము. ప్రతి ఒక్క కూర తయారీలో కొత్తిమీర నా తప్పనిసరిగా ఉపయోగిస్తూ ఉంటారు. కొత్తిమీర వల్ల బోలెడన్ని ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. మన ఆహారంలో కొత్తిమీరను భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ఎన్నో రకాల అనారోగ్య సమస్యల నుంచి బయటపడడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే కోతిమీర వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కొత్తిమీర మన జీర్ణవ్యవస్థకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కొత్తిమీర ఆకులు వికారానికి, అజీర్ణ సమస్యలు తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. కొత్తిమీరను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల పొట్టకు సంబంధించిన అనేక సమస్యలు నివారణ అవుతాయి. కొత్తిమీరను ఆహారంలో భాగంగా చేసుకుంటే ఎక్కువ హైబీపీతో బాధపడుతున్న వారు బీపీ నుండి ఉపశమనం పొందొచ్చని వైద్యులు చెబుతున్నారు. కొత్తిమీరలో ఉండే సుగుణాలు హైబీపీ నుంచి, గుండెపోటు ప్రమాదం నుంచి, బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం నుంచి కాపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులతో బాధపడేవారు తప్పనిసరిగా కొత్తిమీరని వాళ్ళ ఆహారంలో భాగంగా చేసుకోవాలి. కొత్తిమీరను నిత్యం ఆహారంలో భాగంగా చేసుకునే వారికి ఎముకలు గట్టిగా ఉంటాయి. కొత్తిమీర లో ఉండే కాల్షియం, మినరల్స్ ఎముకలు బలంగా ఉంచడమే కాకుండా, ఎముకల రిగ్రోత్ కు కూడా ఎంతగానో ఉపయోగపడతాయి. కొత్తిమీరను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అది మన శరీరంలో ఇమ్యూనిటీని బాగా పెంచుతుంది. అలాగే నరాలకు సంబంధించిన అనేక సమస్యలకు కొత్తిమీర మంచి పరిష్కారాన్ని ఇస్తుంది. రెగ్యులర్ గా కొత్తిమీర ఉన్న ఆహారంలో తీసుకోవడం వల్ల అల్జీమర్స్, క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. కొత్తిమీరను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ను తగ్గించుకోవచ్చు. కొత్తిమీర శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ని తగ్గించడంతోపాటు, బరువు తగ్గడానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది.

## షుగర్ వ్యాధిగ్రస్తులు ఆలుగడ్డ తినకూడదా..!




మన వంటింట్లో దొరికే కూరగాయల్లో ఆలుగడ్డ కూడా ఒకటి. దీనినే బంగాళదుంప,ఉర్లగడ్డ అని కూడా పిలుస్తూ ఉంటారు. ఈ బంగాళదుంప ఎన్నో రకాల కూరల్లో ఉపయోగించడంతో పాటు ప్రత్యేకించి బంగాళదుంపతో కొన్ని రకాల కూరలు కూడా తయారు చేస్తూ ఉంటారు. అయితే మనలో చాలామంది ఈ బంగాళదుంప తినడానికి అంతగా ఇష్టపడరు. కానీ బంగాళాదుంపతో చేసే జంక్ ఫుడ్స్ మాత్రం తెగ ఇష్టపడి తింటూ ఉంటారు. కాగా ఈ బంగాళదుంపలో విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ సి, బి6, పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, నియాసిన్, ఫోలేట్ వంటి పోషకాలు లభిస్తాయి. విటమిన్ బి6 మెదడు ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. ఆలుగడ్డల్లో ఉండే రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే చాలామంది డయాబెటిస్ ఉన్నవారు బంగాళదుంప తినడానికి కాస్త ఆలోచిస్తూ ఉంటారు.. మరి ఈ షుగర్ ఉన్నవారు బంగాళదుంప తినకూడదా? తింటే ఏం జరుగుతుంది? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. బంగాళాదుంపలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు ఆలుగడ్డ తినకపోవడమే మంచిదట. ఎందుకంటే బంగాళదుంపలో ఉండే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలు పెంచుతాయని చెబుతున్నారు వైద్యులు. అందుకే షుగర్ ఉన్నవారు తినకపోవడమే మంచిదట. ఆలుగడ్డలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ ఫ్రీరాడికల్స్‌తో పోరాడి కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉండే ఆలు గడ్డలను తింటే రక్తపోటు అదుపులో ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే ఊబకాయం, ఎసిడిటీ, మధుమేహం, కీళ్లనొప్పులు లాంటి సమస్యలతో బాధపడేవారు ఆలుగడ్డలను తక్కువ మోతాదులో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అందులోనూ ఫ్రెంచ్‌ఫ్రైస్, చిప్స్ రూపంలో కాకుండా పొట్టుతో పాటు ఉడికించిన ఆలూ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయట. ఎప్పుడూ రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నవారు ఆలుగడ్డలను తినకపోవడమే మంచిదని సూచిస్తున్నారు వైద్యులు. నిజానికి ఆలుగడ్డలో పొటాషియం, బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.

## చీకట్లో మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా...?



ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ల వాడకం ఏ రేంజ్ లో ఉందో మనందరికీ తెలిసిందే. ఒక పూట ఆహారం లేకపోయినా ఉండగలరేమో కానీ మొబైల్ ఫోన్ యూస్ చేయకుండా మాత్రం ఉండలేకపోతున్నారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు అర్ధరాత్రి వరకు కూడా ఈ మొబైల్ ఫోన్లతోనే కాలక్షేపం చేస్తూ మొబైల్ ఫోన్లకు బాగా ఎడిక్ట్ అయిపోయారు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ కూడా మొబైల్ ఫోన్లను వినియోగిస్తున్నారు. అయితే చాలామంది చీకట్లో అనగా బెడ్రూంలో లైట్లు ఆఫ్ చేసుకుని అలాగే రాత్రి సమయంలో కూడా అర్ధరాత్రి వరకు చీకట్లోనే మొబైల్ ని చూస్తూ ఉంటారు. దీనివల్ల కంటిపై తీవ్రంగా ప్రభావం పడుతుంది అన్న విషయం తెలిసిందే. అయినా కూడా చాలామంది ఈ విధంగానే మొబైల్ ఫోన్ ని యూస్ చేస్తూ చిన్న వయసులోని కళ్ళు చూపు సమస్యలను తెచ్చుకుంటున్నారు. అయితే ఈ విధంగా చీకట్లో మొబైల్ ఫోని ఉపయోగిచడం అసలు మంచిది కాదు అంటున్నారు వైద్యులు. మరి ఇలా మొబైల్ ఫోన్ ఇస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చీకట్లో మొబైల్ ఫోన్ వాడటం వల్ల మొబైల్ ఫోన్ నుంచి వచ్చే ఆ వెలుతురు కంటి పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. క్రమంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. అయితే చాలామంది స్మార్ట్‌ఫోన్ విజన్ సిండ్రోమ్ తో బాధపడుతుంటారు. ఇది స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, కంప్యూటర్‌ల వంటి డిజిటల్ పరికరాలను ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల వస్తుంది. దీని వల్ల కళ్ళు పొడిబారడం, కంటి చూపు మందగించడం, దృష్టి మసక బారడం, తలనొప్పి, మెడ, భుజాల నొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ వ్యాధి స్మార్ట్‌ఫోన్ విజన్ సిండ్రోమ్ లక్షణాలను తగ్గించడానికి, తరచుగా విరామం తీసుకోవడం, స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్‌ని సర్దుబాటు చేయడం, పరికరాన్ని కళ్లకు దూరంగా ఉంచడం, కళ్లను తేమగా ఉంచడానికి కృత్రిమ కన్నీళ్లను ఉపయోగించడం మంచిదని వైద్యులు తెలుపుతున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగించడం మంచిదే కానీ అలా అని ఎక్కువసేపు ఉపయోగించడం మంచిది కాదు. గంటల తరబడి స్మార్ట్ ఫోన్ వినియోగించేవారు ఇకమీదట అయినా స్మార్ట్ ఫోన్ ని వినియోగించుకోవడం తగ్గించుకోవాలి. లేదంటే భవిష్యత్తులో అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

## నోటిపూత సమస్య ఇబ్బంది పెడుతోందా..!



మామూలుగా మనలో చాలామంది సీజన్ తో సంబంధం లేకుండా నోటి పూత సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఈ నోటి పూత కారణంగా ఎటువంటి ఆహార పదార్థాలు తినాలి అన్నా, వేడి తాగాలి అన్న కూడా భయపడుతూ ఉంటారు. కారం వస్తువులు తినాలి అన్న కూడా కాస్త భయపడుతూ ఉంటారు. ఎందుకంటే వేడి పదార్థాలు కారం ఉన్న పదార్థాలు తిన్నప్పుడు అక్కడ మంటగా అనిపిస్తూ ఉంటుంది. ఈ నోటి పూత సమస్యలు ఎక్కువగా పోషకాహార లోపం వల్ల వస్తూ ఉంటాయి. అలాగే కడుపు శుభ్రంగా లేకపోయినా కూడా శరీర ఉష్ణోగ్రతలు పెరిగిన నోటిపూత సమస్యలు వస్తుంటాయి. ఇంకా అనేక రకాల కారణాల వల్ల ఈ నోటిపూత సమస్య వస్తూ ఉంటుంది. నోటిపూతను తగ్గించుకోవడానికి చాలామంది ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీరు కూడా నోటిపూత సమస్యతో బాధపడుతుంటే ఇప్పుడు మేము చెప్పబోయే చిట్కాలు పాటిస్తే చాలు వెంటనే ఉపశమనం పొందవచ్చు. హార్మోన్ల అసమతుల్యత, జింక్, ఫోలికామ్లం, బి12, సి విటమిన్లు, ఐరన్ మొదలైనవి లోపించడం వల్ల కూడా నోటి పూత వస్తుంది. అప్పుడప్పుడు మన తినేటప్పుడు కోరుక్కుంటే కూడా నోటి పూత వస్తుంది. ఈ నోటి పూతకు తేనె చక్కని ఉపశమనంగా పని చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాల వల్ల నోటిపూత నుంచి సత్వర ఉపశమనం పొందవచ్చు. తేనెలో కాస్త పసుపు వేసుకుని దాన్ని నోటి పూత ఉన్న భాగంలో అప్లై చేయాలి. ఇలా చేయడం వల్ల నోటి పూత తగ్గుతుంది. అలాగే నోటి పూత సమస్య ఉన్నవారు లవంగం నమలడం వల్ల ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. యాలకులు తినడం వల్ల కూడా ఆ సమస్య తగ్గుముఖం పడుతుంది. కొబ్బరి నీళ్ళు లేదా ఎండు కొబ్బరి పచ్చి కొబ్బరి తీసుకోవడం వల్ల కూడా ఈ నోటి పూత సమస్యను తగ్గించుకోవచ్చు. నోటి పూత ఉన్నచోట కొబ్బరి నూనె అప్లై చేయడం వల్ల కూడా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. తులసి ఆకుల్లో చాలా ఔషధ గుణాలున్నాయి. ఈ నోటి పూత సమస్యలు ఎక్కువగా పోషకాహార లోపం వల్ల వస్తూ ఉంటాయి. అలాగే కడుపు శుభ్రంగా లేకపోయినా కూడా శరీర ఉష్ణోగ్రతలు పెరిగిన నోటిపూత సమస్యలు వస్తుంటాయి. ఇంకా అనేక రకాల కారణాల వల్ల ఈ నోటిపూత సమస్య వస్తూ ఉంటుంది. నోటిపూతను తగ్గించుకోవడానికి చాలామంది ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.

## మష్రూమ్స్ ఆరోగ్య ప్రయోజనాలు...!



మష్రూమ్స్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ చాలామంది మష్రూమ్స్ తినడానికి అంతగా ఇష్టపడరు. మష్రూమ్స్ వల్ల కలిగే ప్రయోజనాలు గురించి తెలిస్తే మాత్రం తినకుండా అస్సలు ఉండలేరు. వీటిని మన డైట్ లో చేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు వైద్యులు. మరి మష్రూమ్స్ వల్ల కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కాగా మష్రూమ్స్ ని తరచూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల బీపీ లెవెల్స్ తగ్గుతాయట. ఎందుకంటే మష్రూమ్స్ లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోని ఖనిజాలు సోడియంకి వ్యతిరేకంగా పోరాడుతాయి రిలాక్స్ నరాలను కూడా రిలాక్స్ చేస్తాయి బీపీ లెవెల్స్ తగ్గిపోతాయి. అంతేకాదు మష్రూమ్స్ లో సోడియం కూడా తక్కువ పరిణామంలో ఉంటుంది. మష్రూమ్స్‌తో వివిధ రకాల రెసిపీలు తయారు చేసుకుంటారు ఈ సోడియం బీపీతో బాధపడే వారికి మష్రూమ్ కి బెస్ట్ రెమెడీ గా చెప్పవచ్చు. కాగా మష్రూమ్స్ లో సెలీనియం, విటమిన్ డి, విటమిన్ బి 6 పుష్కలంగా ఉంటాయి. సెలీనియం సెల్ డామేజ్ కాకుండా నివారిస్తుంది విటమిన్ డి కణాల అభివృద్ధికి విటమిన్ బి 6 మన శరీరంలో ఎర్ర రక్త కణాలు అభివృద్ధికి సహాయపడుతాయట. ఈ మూడు కలగలిపిన పోషకాలు మష్రూమ్స్ లో ఉంటాయి. కాగా మన ఆరోగ్యకరమైన డైట్ లో ఆరోగ్యకరమైన ఆహారాలు చేర్చుకోవడం ఎంతో ముఖ్యం. ముఖ్యంగా ఆంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉండే ఆహారాలు చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మష్రూమ్స్ యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కణ వ్యవస్థను బలపరుస్తాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్న మష్రూమ్స్ ఒబెసిటీ రాకుండా కూడా కాపాడుతుంది హైపర్ టెన్షన్ సమస్యలను తగ్గిస్తుంది. పుట్టగొడుగులు గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారిస్తాయి. పుట్టగొడుగులు తరచుగా తీసుకోవడం వల్ల మన పేగు ఆరోగ్యం బాగుంటుంది. ఇందులో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు తోడ్పడుతుంది. పేగు కదలికలకు సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

# వేడి నీళ్లు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు...



మామూలుగా వైద్యులు గోరువెచ్చని నీరు తాగాలని చెబుతూ ఉంటారు. కానీ అమ్మాయిలు చాలా మంది చల్లనీటినే తాగడానికి ఇష్టపడుతూ ఉంటారు. ఎన్ని వేడి నీళ్లు తాగినా కూడా ఒక్క గ్లాస్ చల్ల నీళ్లు తాగితే చాలు ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. వాటర్ తాగకపోతే అసలు తాగినట్టే అనిపించదు అని ఫీల్ అవుతూ ఉంటారు. కూల్ వాటర్ తాగితేనే నీళ్ళు తాగినట్టు ఉంటుందని భావించే వారు కూడా లేకపోలేదు. కానీ చాలామంది అనుకుంటున్నట్టు కూల్ వాటర్ ఆరోగ్యానికి అసలు మంచిది కాదు. కూల్ వాటర్ తాగడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు వైద్యులు. అలాగే వేడి నీటిని తీసుకోవడం వల్ల ఎన్నో రకాల సమస్యల నుంచి బయటపడవచ్చు అంటున్నారు. మరి వేడి నీళ్ళు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఎప్పుడు మనం తెలుసుకుందాం.. తరచూ వేడి నీరు తాగడం వల్ల మధుమేహం రాదట. ఆర్థరైటిస్ సమస్య ఉత్పన్నం కాదని, కీళ్ల నొప్పులు బాగా బాధించే వారికి, ఆ బాధలు కొంత మేర తగ్గుతాయని చెబుతున్నారు వైద్యులు. వేడి నీళ్లు తాగడం వల్ల కడుపు ఆరోగ్యంగా ఉంటుందని, ఎప్పటికీ కడుపు చెడిపోదని సూచిస్తున్నారు. అయితే వేడి నీళ్లు తాగడం వల్ల ఉదర సమస్యల పరిష్కారం మాత్రమే కాకుండా, గొంతు సమస్యలు కూడా రావని, దగ్గు వచ్చే అవకాశం కూడా లేదని చెబుతున్నారు. అనేక రకాల చర్మ సమస్యల నుండి కూడా ఉపశమనం దొరుకుతుందని అంటున్నారు వైద్యులు. తరచుగా వేడి నీరు తాగే వారికి జలుబు అంత త్వరగా రాదని చెబుతున్నారు. స్థూలకాయ సమస్యతో బాధపడేవారు వేడి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్య నుంచి కొంతమేరకు ఉపశమనం పొందవచ్చు అని అంటున్నారు. అధిక బరువును తగ్గించడంలో వేడి నీళ్లు గణనీయమైన పాత్రను పోషిస్తాయని చెబుతున్నారు. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించటంలో, మన శరీర మెటబాలిజం ను పెంచటంలో వేడి నీళ్ళు గణనీయమైన పాత్ర పోషిస్తాయని అంటున్నారు. అయితే వేడి నీళ్లు తాగమన్నారు కదా అని విపరీతంగా ఉండే వేడి నీళ్లను తాగకూడదు. కేవలం గోరువెచ్చగా ఉన్న నీటిని మాత్రమే తాగడం మంచిది. ఇక నీళ్ళను తాగేటప్పుడు గుటక గుటకగా నీటిని చప్పరిస్తూ తాగాలని సూచిస్తున్నారు.

# బరిలో ఏకంగా అంతమంది....?



తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరోలలో విక్టరీవెంకటేష్ ఒకరు. వెంకటేష్ ఇప్పటికి అనేక విజయవంతమైన సినిమాలలో హీరో గా నటించాడు. కానీ ఈ మధ్య కాలంలో మాత్రం వెంకటేష్ దగ్గర నుండి సరైన విజయం రాలేదు.మధ్యలో ఈయన నటించిన నారప్ప , దృశ్యం 2 మూవీ లకు ప్రేక్షకుల నుండి , విమర్శకుల నుండి మంచి ప్రశంసలు దక్కినప్పటికీ ఈ సినిమాలు థియేటర్ లలో కాకుండా నేరుగా ఓ టి టి లో విడుదల అయ్యాయి. ఇక ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా వెంకటేష్ "సైంధవ్" అనే మూవీ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ మూవీ లో శ్రద్ధ శ్రీ నాథ్ హీరోయిన్ గా నటించగా ... శైలేష్ కొలను ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ మూవీ విడుదలకు ముందు ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. కానీ విడుదల అయిన తర్వాత మాత్రం ఈ సినిమా ప్రేక్షకులను అంచనాలను అందుకోవడంలో విఫలం అయింది. దానితో వెంకీ కి ఈ సంవత్సరం సంక్రాంతి కి నిరాశనే మిగిలింది. ఇక ఈ సంవత్సరం సంక్రాంతి కి బాక్స్ ఆఫీస్ దగ్గర విజయాన్ని అందుకోలేకపోయినా వెంకటేష్ వచ్చే సంవత్సరం సంక్రాంతి కోసం ఇప్పటి నుండే కసరత్తు మొదలు పెట్టాడు. ప్రస్తుతం వెంకటేష్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో హీరో గా నటిస్తున్నాడు.

# అమాయక పోలీస్..!



అమాయక పోలీస్..పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్- అడ్వెంచర్ 'సరిపోదా శనివారం'లో హీరో నాని సరసన ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'గ్యాంగ్ లీడర్' తర్వాత నానితో ఆమెకిది రెండో సినిమా. తాజాగా ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రియాంక మోహన్ చారులత అనే ఇన్నోసెంట్ పోలీసుగా కనిపించింది. ఖాకీ దుస్తులు ధరించి, భుజంపై బ్యాగ్‌తో నడుస్తూ అందమైన నవ్వుతో అందరినీ అలరిస్తోంది. సినిమాలో ప్రియాంక పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. 'ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఇందులో నాని పాత్రతోపాటు ప్రియాంక అరుల్ మోహన్ పాత్ర సైతం చాలా భిన్నంగా ఉంటుంది. ఈ పాత్రలు కథలోని డెప్త్‌ని తెలియజేస్తూ అందర్నీ కచ్చితంగా అలరిస్తాయి' అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోరు, డీవోపీ: మురళి జి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్.

# గర్భంతో ఫొటోషూట్....!



ప్రెగ్నెన్సీని సెలబ్రేట్ చేసుకోవడం అనేది ఇప్పుడు తాజా ట్రెండ్. సాధారణ కుటుంబాల్లో శ్రీమంతం ఎలా చేసుకుంటారో, సెలబ్రిటీలు దానికి పదింతలు చేసుకుంటారు.ఇందులో ముఖ్యమైంది ప్రెగ్నెన్సీ ఫొటోషూట్. తమ గర్భం పెరుగుతున్నకొద్దీ దాన్ని ఫొటోల్లో బంధించడం తారలకు చాలా ఇష్టం.అలాఅని ఇదేదో ఫొటోలతోనే అయిపోయే వ్యవహారం కాదు. లక్షలు ఖర్చు అవుతుంది. తాజాగా దీపిక పదుకోన్ కూడా ఇది మొదలుపెట్టింది. తన గర్భంతో ఆమె ఫొటోలు దిగింది. దీని కోసం ఆమె లక్షా 92 వేల రూపాయల ఖరీదైన చీర కట్టింది. 3400 గంటలు కష్టపడి ఈ చీరను తయారుచేశారు.హైదరాబాద్ లో ఉన్న చౌమహల్లా ప్యాలెస్ డిజైన్ ను స్ఫూర్తిగా తీసుకొని ఈ చీరను డిజైన్ చేశారంట. ఈ చీరకు తగ్గ యాక్ససిరీస్ కోసం అక్షరాలా 3 లక్షల రూపాయలు ఖర్చు చేసింది దీపిక. ఇక మేకప్ కోసం మరో 30వేల రూపాయలు అయ్యాయంట. ఇలా దీపిక ప్రెగ్నెన్సీ ఫొటోషూట్ చాలా కాస్ట్ లీగా మారింది. ఆ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన గర్భంతో ఆమె ఫొటోలు దిగింది. దీని కోసం ఆమె లక్షా 92 వేల రూపాయల ఖరీదైన చీర కట్టింది. 3400 గంటలు కష్టపడి ఈ చీరను తయారుచేశారు.హైదరాబాద్ లో ఉన్న చౌమహల్లా ప్యాలెస్ డిజైన్ ను స్ఫూర్తిగా తీసుకొని ఈ చీరను డిజైన్ చేశారంట.

## మట్కాలో హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్



వరుణ్ తేజ్ హీరోగా 'పలాస' ఫేమ్ కరుణ కుమార్ డైరెక్ట్ చేస్తున్న చిత్రం 'మట్కా'. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తయింది. తాజాగా కొత్త షెడ్యూల్‌ను మొదలుపెట్టారు.దీనికోసం రామోజీ ఫిల్మ్ సిటీలో మ్యాసివ్ సెట్‌ను నిర్మించారు. ఈ సెట్‌లో ప్రస్తుతం ఓ భారీ ఫైట్ సీక్వెన్స్‌ని షూట్ చేస్తున్నారు. సినిమాలో చాలా కీలకంగా ఉండే ఈ ఫైట్ సీక్వెన్స్ విజయ్ మాస్టర్ సూపర్ విజన్ లో చిత్రీకరిస్తున్నారు. ఇందులో వరుణ్ తేజ్ చాలా రిస్కీ స్టంట్స్ పెర్ఫార్మ్ చేస్తున్నాడట. ఈ హై ఓల్టేజ్ ఫైట్ సీక్వెన్స్.. సినిమాకు మేజర్ అట్రాక్షన్‌గా ఉండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో వరుణ్ తేజ్ నాలుగు డిఫరెంట్ గెటప్‌లలో కనిపించనున్నాడు. దేశవ్యాప్తంగా అందరినీ కదిలించిన ఒక రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్. నవీన్ చంద్ర, రవి శంకర్ ఇంపార్టెంట్ రోల్స్ చేస్తున్నారు.

# ఫస్ట్ సినిమాతో ఫుల్ క్రేజ్....



తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి మూవీ తోనే సూపర్ సక్సెస్‌ను, అద్భుతమైన క్రేజీ ను సంపాదించుకున్న అతి కొద్ది మంది ముద్దు గుమ్మలలో పొడుగు కాళ్ళ సుందరి ఫరియ అబ్దుల్లా ఒకరు. ఈమె జాతి రత్నాలు అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఈ మూవీ మంచి విజయం అందుకోవడం ఇందులో ఈమె చిట్టి పాత్రలో నటించి తన అద్భుతమైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్వించడంతో ఈ సినిమా ద్వారా ఈమెకు మంచి గుర్తింపు లభించింది. ఇక ఆ తర్వాత ఈమెకు సినిమాలలో అవకాశాలు భారీగా పెరిగాయి. ఇక సినిమాలలో హీరోయిన్ అవకాశాలు మాత్రమే కాకుండా ఈమెకు ఐటెం పాత్రలలో కూడా అవకాశాలు రావడం మొదలు అయింది. అందులో భాగంగా ఈమె నాగార్జున , నాగచైతన్య హీరోలుగా రూపొందిన బంగార్రాజు సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ లో కూడా నటించి తన డాన్స్ తో , అందాలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అలాగే రవితేజ హీరో గా రూపొందిన రావణాసుర సినిమాలో ఈమె ఒక చిన్న పాత్రలో నటించింది. ఇక ఈమె ఇప్పటికే కెరియర్ ను మొదలు పెట్టి కొద్ది కాలమే అవుతున్న అంతలోనే హీరోయిన్ గాను , కీలకపాత్రలోనూ , ఐటమ్ సాంగ్ లలో కూడా నటించింది. కాకపోతే ఈమెకు జాతి రత్నాలు సినిమాతో వచ్చిన విజయం , గుర్తింపు మాత్రం వేరే సినిమాతో కూడా రాలేదు. కొన్ని రోజుల క్రితమే ఈమె అల్లరి నరేష్ హీరోగా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాతో అయిన ఈ ముద్దుగుమ్మకు సాలిడ్ విజయం అందుతుందేమో అని చాలా మంది అనుకున్నారు. కాకపోతే ఈ సినిమా కూడా ఈమెకు నిరాశనే మిగిల్చింది. మరి రాబోయే రోజుల్లో ఈ ముద్దు గుమ్మ మంచి విజయాలను అందుకొని ఫామ్ లోకి వస్తుందేమో చూడాలి.

# మరో తెలుగు సినిమాకు దుల్కర్ సైన్....!




చిత్తం శివుడిపై.. భక్తి చెప్పులపై అంటూ తెలుగులో అద్భుతమైన సామెత ఒకటి ఉంది కదా..! ఇప్పుడు దుల్కర్ సల్మాన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆయన చేస్తున్నది మలయాళ లే అయినా..ఫోకస్ అంతా మన ఇండస్ట్రీపైనే ఉంది. తాజాగా మరో తెలుగు కు దుల్కర్ సైన్ చేసారని తెలుస్తుంది. మరి ఇంతకీ ఏంటా ..? దానికి దర్శకుడెవరు..? లు బాగుంటే చాలు.. ఆయన తమిళం నుంచి వచ్చాడా.. మలయాళం నుంచి వచ్చాడా అనేది అస్సలు చూడరు తెలుగు ఆడియన్స్.చిత్తం శివుడిపై.. భక్తి చెప్పులపై అంటూ తెలుగులో అద్భుతమైన సామెత ఒకటి ఉంది కదా..! ఇప్పుడు దుల్కర్ సల్మాన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆయన చేస్తున్నది మలయాళ లే అయినా.. ఫోకస్ అంతా మన ఇండస్ట్రీపైనే ఉంది. తాజాగా మరో తెలుగు కు దుల్కర్ సైన్ చేసారని తెలుస్తుంది. మరి ఇంతకీ ఏంటా ..? దానికి దర్శకుడెవరు..? లు బాగుంటే చాలు.. ఆయన తమిళం నుంచి వచ్చాడా.. మలయాళం నుంచి వచ్చాడా అనేది అస్సలు చూడరు తెలుగు ఆడియన్స్.

# స్టార్ హీరోయిన్ అవ్వాలంటే......!



ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్, బాడీ షేమింగ్ ఉందా ఇదే విషయంపై ఎప్పుడు చర్చ జరుగుతూ ఉంది అయితే ఒకప్పుడు ఇలాంటి విషయాలపై ఎవరూ నోరు విప్పే వారు కాదు.కానీ ఈ మధ్యకాలంలో మాత్రం సోషల్ మీడియా కారణంగా ఇక ఎంతోమంది స్టార్స్ సైతం ఇండస్ట్రీలో ఉన్న క్యాస్టింగ్ కౌచ్ గురించి తమ అభిప్రాయాలను చెప్పేస్తూ ఉన్నారు. ఎంతో మంది నటీమణులు తమకు కెరియర్ తొలినాళ్లలో ఎవరైనా చేదు అనుభవాల గురించి నిర్భయంగా ఎన్నో నిజాలను బయటపెట్టేస్తూ ఉన్నారు అన్న విషయం తెలిసిందే. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సమయంలో అవకాశాలు రావాలంటే ఇక పక్కలోకి వెళ్లాల్సిందే అని అంటూ ఉంటారు. ఇంకొన్నిసార్లు అవకాశాలు రావాలంటే చిన్న చిన్న డ్రెస్సులు వేసుకొని అందాల ఆరబోత చేయాల్సిందే అని చెబుతూ ఉంటారు. అయితే చాలామంది హీరోయిన్లు ఇలా అందాల ఆడబోత చేయలేక ఎన్నో ఛాన్సులు మిస్ చేసుకున్న సందర్భాలు కూడా ఉంటాయి. ఇలాంటివి ఆయా హీరోయిన్లు చెప్పినప్పుడు అందరికీ నిజాలు తెలుస్తూ ఉంటాయి. ఇక ఈటీవలే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మనీషా కోయిరాల కూడా ఇలాంటి ఒక షాకింగ్ విషయాన్ని సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంది. తన కెరియర్ ఆరంభంలో ఒక ఫోటోగ్రాఫర్ తనతో అనుచితంగా ప్రవర్తించాడు అంటూ స్టార్ హీరోయిన్ మనీషా కోయిరాల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది.

# చాలా ఆత్రుతగా ఉంది.....



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'.ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం విడుదల కానుంది.ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఈ మూవీ తెలుగు ప్రచారం కోసం తారలంతా దిగొచ్చారు. కమల్, సిద్దార్థ్, శంకర్, రకుల్.. ఇలా నటీనటులంతా హైదరాబాద్ లో వాలిపోయారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రకుల్, భారతీయడు-2ను తెరపై చూసేందుకు చాలా ఆత్రుతగా ఉన్నట్టు తెలిపింది. "ఇది నాకు ఒక కల. నేనెప్పుడూ ఊహించలేదు. భారతీయుడు-2లో భాగం అవుతానని కలలో కూడా ఊహించలేదు. నన్ను నమ్మిన శంకర్ కు ధన్యవాదాలు. ఇందులో చాలా మంచి రోల్ చేశాను.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న కూరగాయల ధరలు....



రుతుపవనాలు, భారీ వర్షాల కారణంగా రవాణాలో సమస్య తలెత్తి దేశంలో ద్రవ్యోల్బణం వ్యాప్తి చెందడం ప్రారంభమైంది. దేశ రాజధాని ఢిల్లీలో టమాటా ధర రూ.80 దాటగా, బెండకాయ ధర రూ.100 దాటింది. మరోవైపు కోల్‌కతా మార్కెట్‌లో కూరగాయలు, కోడిగుడ్లు, కోడి మాంసం రిటైల్ ధరలు అధికంగా ఉండడంతో సామాన్యుల కష్టాలు బాగా పెరిగాయి. కోల్‌కతాలో కూరగాయల ధరలలో ఎంత పెరుగుదల కనిపించిందో తెలుసుకుందాం. కోల్‌కతా నగరంలోని పలు మార్కెట్‌లలో కూరగాయల విక్రయదారులు మాట్లాడుతూ, టమాటా ధరలు నెల క్రితం రూ.45-50 నుండి కిలో రూ.80-100 వరకు పెరిగాయి. వంకాయలు కిలో రూ.110-140కి విక్రయిస్తున్నట్లు తెలిపారు. జూన్ ప్రారంభంలో ధరతో పోలిస్తే ఇది దాదాపు 150 శాతం పెరిగింది. కాకరకాయ, పచ్చిమిర్చి వంటి అనేక ఇతర కూరగాయల ధరలు కూడా సగటున 50 శాతం పెరిగాయి. స్థానిక మార్కెట్లలో కోడిగుడ్లు, కోడి మాంసం ధరలు 20-30 శాతం పెరిగాయి. పశ్చిమ బెంగాల్ వెండర్స్ అసోసియేషన్‌కు సంబంధించిన ఒక మూలం మీడియాలో ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుండి టమోటాలు బెంగాల్‌కు వస్తున్నాయని చెప్పారు. వేడిగాలులు, భారీ వర్షాల కారణంగా బెంగళూరు, హిమాచల్‌ప్రదేశ్ నుంచి టమాటాల సరఫరా తగ్గింది. ఉత్పత్తి కూడా దెబ్బతినడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎరువులు, రవాణా రాయితీల్లో సహాయం తగ్గించడంతో ప్రజలు ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్నారని, వాతావరణ పరిస్థితులు కూడా పరిస్థితిని మరింత దిగజార్చాయని వ్యవసాయ మంత్రి శోభందేవ్ చటోపాధ్యాయ అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మన రైతులకు నిరంతరం సహాయం చేస్తోందని తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ఛటోపాధ్యాయ అన్నారు.

# శాంసంగ్ చరిత్రలో భారీ సమ్మె.....!!

శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం చరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య.వేతన పెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలం కావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్ కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్క రోజు సమ్మె జరిగింది. తాజాగా జూలై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్ కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని శాంసంగ్ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5,000 మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్ కుక్ బ్లూమ్ బర్గ్ న్యూస్ కు తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కన పెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3% వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదట చెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28,000 మందికి పైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సెమీకండక్టర్ సిబ్బందికి ప్రథమార్ధం పనితీరు సంబంధిత బోనస్ లను ప్రకటించడం ద్వారా కార్మికుల స?మ్మె ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కాని వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75% గతంలో సాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగా ఉంది. కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది.





# సిబిల్ స్కోర్ నియమాలు ఏంటో తెలుసా....?




సిబిల్ స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేక ఆర్థిక సమస్యలలో ఒకటి. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కింద పనిచేస్తున్న సంస్థ. బ్యాంకులతో సహా అనేక ఆర్థిక సంస్థలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. సిబిల్ ప్రధాన పని ఏమిటంటే, ఒక వ్యక్తి తన లావాదేవీల ద్వారా అతని ఆర్థిక స్థితిని అర్థం చేసుకోవడం, ఆ డేటాను వివిధ ఆర్థిక సంస్థలతో పంచుకోవడం. ఇప్పుడు సిబిల్‌లో చాలా మార్పులు వచ్చాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ స్కోర్ విధానాలపై ఆర్థిక సంస్థలు పారదర్శకంగా ఉండకపోవడంపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సిబిల్ స్కోర్‌కు సంబంధించి కొన్ని ముఖ్యమైన నియమాలను అమలు చేస్తోంది. కస్టమర్ తప్పనిసరిగా తెలియజేయాలి: బ్యాంకు లేదా నాన్-బ్యాంకింగ్ సంస్థ కస్టమర్ క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేసినప్పుడల్లా ఆ కస్టమర్‌కు సమాచారాన్ని పంపడం అవసరం. సమాచారాన్ని ఎస్ఎంఎస్ లేదా ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. క్రెడిట్ స్కోర్‌లపై అనేక ఫిర్యాదుల నేపథ్యంలో ఈ మార్పు జరిగింది. ఒకవేళ కస్టమర్ రుణం దరఖాస్తు తిరస్కరిస్తే దానికి కారణాన్ని అతనికి తెలియజేయాలి. ఇది కస్టమర్ తన అభ్యర్థనను ఎందుకు తిరస్కరించారో అర్థం చేసుకోవడం సులభం చేస్తుంది. దీనికి కారణాల జాబితాను తయారు చేసి అన్ని ఆర్థిక సంస్థలకు పంపడం తప్పనిసరి. సంవత్సరానికి ఒకసారి ఉచిత క్రెడిట్ నివేదిక: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ఆదేశం ప్రకారం, ఆర్థిక సంస్థలు తమ వినియోగదారులకు సంవత్సరానికి ఒకసారి ఉచితంగా క్రెడిట్ స్కోర్‌ను అందించాలి. ఈ విధంగా వినియోగదారులు తమ పూర్తి క్రెడిట్ నివేదికను సులభంగా తనిఖీ చేయవచ్చు. ఇది కస్టమర్ సిబిల్ స్కోర్, పూర్తి క్రెడిట్ చరిత్రను సంవత్సరానికి ఒకసారి తెలుసుకోవడానికి సహాయపడుతుంది. క్రెడిట్ స్కోర్ సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి నోడల్ అధికారి ఉంటారు. ఫిర్యాదును 30 రోజుల్లోగా పరిష్కరించాలి: క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ 30 రోజుల్లోగా కస్టమర్ ఫిర్యాదును పరిష్కరించకపోతే, రోజుకు రూ. 100 జరిమానాతో చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఫిర్యాదు ఎంత ఎక్కువ ఆలస్యం అయితే జరిమానా ఎక్కువ. రుణం పంపిణీ చేసే సంస్థకు 21 రోజులు, క్రెడిట్ బ్యూరోకు 9 రోజులు వ్యవధి. 21 రోజుల్లోగా బ్యాంక్ క్రెడిట్ బ్యూరోకు తెలియజేయకపోతే, బ్యాంకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంక్ సమాచారం అందిన 9 రోజుల తర్వాత కూడా ఫిర్యాదు పరిష్కారం కాకపోతే క్రెడిట్ బ్యూరో కూడా పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ స్కోర్ విధానాలపై ఆర్థిక సంస్థలు పారదర్శకంగా ఉండకపోవడంపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సిబిల్ స్కోర్‌కు సంబంధించి కొన్ని ముఖ్యమైన నియమాలను అమలు చేస్తోంది.

# ప్రభుత్వరంగ బ్యాంకుల్లో పెట్టుబడులు ఉపసంహరించొచ్చు....




న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంకులు (పీఎస్‌బీ) మంచి స్థితిలో ఉన్న ప్రస్తుత తరుణంలో, వాటిల్లో పెట్టుబడులను ఉపసంహరించేందుకు ప్రభుత్వం ముందుకెళ్లాలని ఎస్‌బీఐ పరిశోధనా నివేదిక సూచించింది. అందుకు ఇది సరైన సమయమనీ వివరించింది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బ్యాంకుల ఏకీకరణ విషయంలోనూ తగిన నిర్ణయం తీసుకోవాలనీ కోరింది. 'కేంద్ర బడ్జెట్ 2024-25' పేరుతో సోమవారం ఒక నివేదికను ఎస్‌బీఐ రీసెర్చ్ విడుదల చేసింది. ఐడీబీఐ బ్యాంకుపై స్పష్టత ఇవ్వాలి: ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ నిమిత్తం, ఆ బ్యాంకులో దాదాపు 61% వాటాను ప్రభుత్వం, ఎల్ఐసీ కలిసి విక్రయిస్తున్నట్లు గుర్తు చేసింది. ఈ బ్యాంకులో ప్రభుత్వ వాటాల విక్రయానికి 2022 అక్టోబరులో, 2023 జనవరిలో పెట్టుబడుల ఉపసంహరణ విభాగం (దీపం) ఇచ్చిన ప్రకటనకు స్పందనగా అనేక ఆసక్తి వ్యక్తీకరణలు వచ్చాయని నివేదిక పేర్కొంది. రానున్న బడ్జెట్‌లో ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు తెలిపింది. ఐడీబీఐ బ్యాంకులో ప్రభుత్వానికి 45%, ఎల్ఐసీకి 49.24% వాటాలున్నాయి. దివాలా స్మృతిపై స్పష్టత ఇవ్వాలి: దివాలా స్మృతి (ఐబీసీ) ప్రక్రియపై ఆర్థిక సంస్థలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలనూ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పరిశీలిస్తుందనే ఆశాభావాన్ని ఎస్‌బీఐ రీసెర్చ్ వ్యక్తం చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సంస్థలు తమకు రావాల్సిన బకాయిల్లో 32 శాతాన్నే ఐబీసీ ద్వారా వసూలు చేసుకున్నాయని.. అంటే 68% క్లెయింలను కోల్పోయాయని వెల్లడించింది. దివాలా పరిష్కారానికి గడువు 330 రోజులకు బదులు 863 రోజులకు పెంచాలని సూచించింది. మొండిబాకీల వసూలుకు ఐబీసీ ఎంతో కీలకమని వెల్లడించింది. సెబీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పరిస్థితుల నిధి (ఎస్ఎస్ఎఫ్) ఆశాజనకమైన ప్రారంభంగా పేర్కొంది. మొండిబాకీలకు సంబంధించి ఎస్ఎస్ఎఫ్ మరింత అనుకూలంగా ఉండేలా, విధాన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది.

# పేటీఎంను వీడుతున్న సీనియర్ ఉద్యోగులు మౌనం వీడిన విజయ్ శేఖర్ శర్మ....



పేటీఎం యజమాని ఫిన్ టెక్ సంస్థ 'వన్ 97' కమ్యూనికేషన్స్ జూన్ లో చాలా మంది ఉద్యోగులను తొలగించింది. సీనియర్ స్థాయి ఉద్యోగులు పేటీఎంను ఎందుకు వీడుతున్నారని పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మను ప్రశ్నించగా.. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిషేధం విధించడంతో 2024, మార్చి త్రైమాసికంలో పేటీఎంలో ఉద్యోగుల సంఖ్య 3,500 తగ్గి 36,521కి పడిపోయింది.కంపెనీ మానవ వనరుల బృందాలు ప్రస్తుతం నియామకాలు జరుపుతున్న 30కి పైగా కంపెనీలకు సహకరిస్తున్నాయని, వారి సమాచారాన్ని పంచుకోవాలని ఎంచుకున్న ఉద్యోగులకు సాయం అందిస్తున్నాయని, వారి తక్షణ తొలగింపును సులభతరం చేస్తుందని కంపెనీ గత నెలలో స్పష్టం చేసింది.

# ఉచితంగా ఓటీటీల సబ్‌స్క్రిప్షన్.. అదిరిపోయే రీచార్జ్ ప్లాన్




ప్రస్తుతం టెలికాం కంపెనీల మధ్య పోటీ భారీగా పెరిగింది. మరీ ముఖ్యంగా టారిఫ్ ధరలు పెంచిన తర్వాత యూజర్లను ఆకట్టుకునే క్రమంలో రకరకాల ప్లాన్స్‌ను పరిచయం చేస్తున్నాయి సంస్థలు.ఇందులో భాగంగా ఓటీటీ లవర్స్‌ను టార్గెట్ చేసుకొని కొత్త ప్లాన్స్‌ను తీసుకొస్తున్నాయి. తాజాగా ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా మంచి ప్లాన్‌తో కస్టమర్లకు అట్రాక్ట్ చేసే పనిలో పడింది. ఇంతకీ ఏంటా ప్లాన్.? దాంతో కలిగే ప్రయోజనాలు ఏంటి.? రెడ్ఎక్స్ పోస్ట్‌పెయిడ్ పేరుతో ఈ కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది. భారతదేశంలో యూజర్లకు ఈ కొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. నిజానికి ఈ ప్లాన్ ఇంతకు ముందే అందుబాటులో ఉండగా ప్రస్తుతం పెరిగిన ఛార్జీల తర్వాత మరికొన్ని కొత్త బెనిఫిట్స్‌ను యాడ్ చేసింది. వొడాఫోన్ ఐడియా అధికారిక వెబ్‌సైట్‌లో ఈ ప్లాన్‌కు సంబంధించిన వివరాలను అందించారు. ఇదొక పోస్ట్ పెయిడ్ ప్లాన్. ఇంతులో నెలకు రూ. 1201 చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ ద్వారా యూజర్లకు అన్‌లిమిటెడ్ కాల్స్ లభిస్తాయి.

# గ్రామీణాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై దృష్టి..!



ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై.. ఆగష్టు 12 వరకు జరగనున్నాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవలే వెల్లడించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న యూనియన్ బడ్జెట్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పన వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌లో నిర్ణయించిన GDPలో 5.1% ద్రవ్య లోటు లక్ష్యానికి కట్టుబడి ఉంటుందని, దీర్ఘకాలిక ఆర్థిక విధానానికి సంబంధించిన విస్తారమైన ప్రకటన చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన ఉంటుందని భారతదేశ ప్రధాన ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది వేగంగా వృద్ధి వృద్ధి చెందుతున్నప్పటికీ.. ఉద్యోగాల కల్పనలో మాత్రమే వెనుకబడింది. రాబోయే దశాబ్దంలో వృద్ధి కూడా ఉద్యోగ అవసరాలను పూర్తిగా తీర్చలేకపోవచ్చని ప్రముఖ ఆర్థికవేత్త సమీరన్ చక్రవర్తి ఒక నోట్‌లో తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు 80 లక్షల నుంచి 90 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుంది. నిజానికి కావాల్సిన ఉద్యోగాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది జరిగిన జాతీయ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది.

మిత్రపక్షాల సహాయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. పోస్ట్ పోల్ సర్వేలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణంగానే బీజేపీ అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయిందని వెల్లడించాయి. అంతే కాకుండా ప్రతి పక్షం కూడా దేశంలో నిరుద్యోగ సమస్య గురించి చెబుతూనే ఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్‌లో ఉద్యోగ కల్పనకు అనుగుణంగా ఉండే ప్రతిపాదనలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఆ ఎమ్మెల్యే పిఎతో ప్రాణహాని...
# హైకోర్టు ముందు మహిళా న్యాయవాది నిరసన



హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిఎతో తనకు ప్రాణహాని ఉందని ఓ న్యాయవాది హైకోర్టు నిరసన తెలిపింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిఎ గడ్డం ప్రసాద్ తనని చంపేస్తానని బెదిరిస్తున్నాడని బెల్లంపల్లికి చెందిన న్యాయవాది, నాలుగు నెలల గర్భిణి గడవీణ మమత తెలంగాణ హైకోర్టు ఎదుట తన మూడేళ్ల పాపతో నిరసన తెలిపింది. బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీకి చెందిన చిప్పరి విక్టోరియా అనే మహిళ భర్త ఉండగానే ఒంటరి మహిళా పెన్షన్ తీసుకుంటుంది. దీంతో న్యాయవాది మమత కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. అప్పటి నుంచి విక్టోరియా కుటుంబ సభ్యులు మమతపై పగ పెంచుకొని తనపై దాడి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిఎ గడ్డం ప్రసాద్ బెల్లంపల్లిలో తిరగనివ్వనని, చంపేస్తానని ఫోన్‌లో బెదిరిస్తున్నట్లు మమత వాపోయింది.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో...
# గంజాయ్ కలకలం



**అమరావతి:** కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలం రేగింది. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి కలకలంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు ఆదేశించారు. గంజాయిని ప్రోత్సహించే వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ట్రిపుల్ ఐటీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు అమరావతిలో నేడు జరిగిన ప్రజాదర్బార్ లో మంత్రి లోకేశ్ ను కలిశారు. తమ పిల్లలను చేర్పించి నష్టపోతున్నామంటూ వారు వాపోయారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్ మొత్తం గంజాయికి అడ్డాగా మారిందని తెలిపారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ విద్యాలయాల్లో గంజాయి ఆనవాళ్లు లేకుండా నిర్మూలిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. గంజాయి నిర్మూలనకు ఇప్పటికే ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని అన్నారు. ట్రిపుల్ ఐటీలో సమస్యను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్ ను కాపాడతానని భరోసా ఇచ్చారు.

## రాజ్‌తరుణ్ ప్రేమ కేసులో...
# బిగ్ ట్విస్ట్

నటుడు రాజ్‌తరుణ్ ప్రేమ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. పదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నామని ఆరోపిస్తున్న ప్రియురాలు లావణ్య ఇప్పుడు మరో షాకింగ్ న్యూస్ పోలీసులకు చెప్పారు. పదేళ్లుగా తాము గుట్టుగా కాపురం చేస్తున్నామని కొన్నేళ్ల క్రితం తనకు అబార్షన్ కూడా అయిందన్నారు. రాజ్‌తరుణ్ తనకు అబార్షన్ చేయించాడని లావణ్య ఆరోపించారు. నార్సింగి పోలీసుల కు తాను ఇచ్చిన ఫిర్యాదుపై అన్ని ఆధారాలూ సమర్పించినట్లు నటి లావణ్యవెల్లడించారు. 170కి పైగా ఫొటోలు, మెడికల్ రిపోర్టులు పోలీసులకు ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. నటి మాల్వి మల్హోత్రా తోపాటు ఆమె సోదరుడిపై మొదటి ఫిర్యాదు చేశానని, నటుడు రాజ్ తరుణ్ తనను వాడుకొని మోసం చేశాడంటూ బుధవారం ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా నటి లావణ్య మాట్లాడుతూ '2023 సెప్టెంబర్‌లో రాజ్ తరుణ్‌కి నాకు మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో నన్ను రెచ్చగొట్టి ఆడియోలు రికార్డు చేశాడు. నేను తిట్టిన ఆడియోలు మాత్రమే ఎడిట్ చేసి రాజ్ తరుణ్ బయటకు వదిలాడు. ఆవేశం, బాధ, కోపంలో మాట్లాడిన మాటలను ఉద్దేశపూర్వకంగా రికార్డు చేశాడు. డ్రగ్స్ కేసుతో నాకు ఎలాంటి సంబంధం లేకపోయిన ఇరికించారు. మాల్వీ మల్హోత్రా, రాజ్ తరుణ్ ఇద్దరి వ్యవహారంపై అన్ని ఆధారాలు ఉన్నాయి. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా వాళ్లిద్దరూ చెన్నైలోని ఓ హోటల్లో బస చేశారు. దానికి సంబంధించిన ఆధారాలను కూడా పోలీసులకు అందజేశాను. నా రాజ్ తరుణ్ నాకు కావాలి. చనిపోయేంత వరకూ న్యాయ పోరాటం చేస్తా. అతని వల్ల గర్భం దాల్చాను. కొన్ని కారణాలతో వల్ల అది మిస్ క్యారీ అయింది. వాటికి సంబంధించిన ఆధారాలు సైతం నార్సింగి పోలీసులకు అందజేశా' అంటూ బాధను వెల్లగక్కారు.



**పరస్పర ఫిర్యాదులు... సైలెంట్‌గా రాజ్ తరుణ్**

లావణ్యపై కూడా నటి మాల్వీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిల్మ్‌నగర్ పోలీసుస్టేషన్‌లో మాల్వీ కంప్లెయింట్ ఇచ్చారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తుందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. వేరే వాళ్లతో తనకు ఫోన్‌లు చేసి బెదిరిస్తోందని, అసభ్య పదజాలంతో తిట్టిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓ వైపు లావణ్య వరుస ఫిర్యాదులు ఆరోపణలు, మరోవైపు మాల్వీ కూడా ఫిర్యాదులు చేస్తోంది. కానీ ఇందులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్‌తరుణ్ మాత్రం సైలెంట్‌గా ఉంటున్నాడు. వివాదం తెరపైకి వచ్చిన రోజు ప్రెస్‌మీట్ పెట్టి అన్నింటికీ తన లాయర్ ద్వారా పోలీసులకు వివరిస్తానని చెప్పాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అసలు ఏం జరగనట్టు సైలెంట్‌గా ఉండిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# బిఆర్ఎస్ కన్నా అధ్వాన పరిస్థితిలో కాంగ్రెస్ పాలన : ఎంపి రఘునందన్‌రావు

హైదరాబాద్: తెలంగాణలో బిఆర్ఎస్ పాలన కన్నా అధ్వాన పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఘాటుగా విమర్శించారు. మార్పు కావాలి అని గొప్పగా చెప్పి ఏం మార్పు తెచ్చారని ఆయన ప్రశ్నించారు. గవర్నమెంట్ హస్టళ్లలో జరుగుతున్న ఘటనలపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన సాంబారులో ఎలుక, మోడల్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులకు అస్వస్థత అంటూ పలు దిన పత్రికల్లో వచ్చిన కథనాలను పోస్ట్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు ఇంకా అధ్వాన్న పరిస్థితికి చేరుకున్నాయని రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అన్నారు. మొత్తానికి కాంగ్రెస్ వాళ్ళు వచ్చారు కానీ ఏం మార్పు తెచ్చారని ఆ ట్వీట్‌లో ప్రశ్నించారు. ఆనాటి బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లలో దుస్థితి పురుగుల అన్నం, నీళ్ల చారులా ఉండేదని, నేడు కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లలో ఇంకా అధ్వాన్న పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. వారం రోజులో నాలుగు సంఘటనలు చోటు చేసుకున్నాయని, ఈ విషాహారం తిని బలి అవుతున్న విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.



# ముస్లిం మహిళలు విడాకుల తర్వాత భర్త నుండి భరణం పొందవచ్చు: సుప్రీం చారిత్రాత్మక తీర్పు

న్యూఢిల్లీ: ముస్లిం మహిళలు విడాకుల తర్వాత భర్త నుండి భరణం పొందవచ్చని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. భార్య భరణ హక్కుకు సంబంధించిన కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీసీ)లోని సెక్షన్ 125 ప్రకారం ముస్లిం మహిళలు తమ భర్తల నుంచి భరణం పొందవచ్చని సుప్రీంకోర్టు బుధవారం తీర్పునిచ్చింది. న్యాయమూర్తులు బివి నాగరత్న, అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం.. భార్యకు భరణం పొందే చట్టబద్ధమైన హక్కును సూచించే పాత CrPCలోని సెక్షన్ 125 ముస్లిం మహిళలకు కూడా వర్తిస్తుందని పేర్కొంది. భరణం అనేది దాతృత్వం కాదని, వివాహిత మహిళల హక్కు అని, వారి మతంతో సంబంధం లేకుండా వివాహిత మహిళలందరికీ వర్తిస్తుందని బెంచ్ నొక్కి చెప్పింది. ఫ్యామిలీ కోర్టు మెయింటెనెన్స్ ఆర్డర్‌లో జోక్యం చేసుకోకూడదన్న తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేసిన మహ్మద్ అబ్దుల్ సమద్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. విడాకులు తీసుకున్న ముస్లిం మహిళకు CrPCలోని సెక్షన్ 125 కింద భరణం పొందే అర్హత లేదని, బదులుగా ముస్లిం మహిళల (విడాకుల హక్కుల రక్షణ) చట్టం, 1986 ప్రకారం ఉపశమనం పొందాలని సమద్ వాదించారు. "సెక్షన్ 125 పెళ్లయిన మహిళలకు మాత్రమే కాకుండా మహిళలందరికీ వర్తిస్తుందని.. ఈ క్రిమినల్ అప్పీల్‌ను తోసిపుచ్చుతున్నాం" అని తీర్పును ప్రకటిస్తూ జస్టిస్ నాగరత్న అన్నారు.



# బల్లి పడిన టిఫిన్లు, ఎలుకలు తిరిగే చట్నీలతో కాంగ్రెస్ పెద్ద మార్పే తెచ్చింది : కెటిఆర్

హైదరాబాద్: మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద మార్పే తెచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లలో పురుగుల అన్నం, నీళ్ల చారు ఉంటే నేడు బల్లిపడిన టిఫిన్లు, చిట్టెలుకలు తిరిగే చట్నీలు దర్శనమిస్తున్నాయని విమర్శించారు. సుల్తాన్‌పూర్ జెఎన్‌టియు హాస్టల్‌లో చట్నీలో ఎలుక దర్శనం ఇవ్వడం, పలు హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్‌పై కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు మార్పు రావాలి కాంగ్రెస్ కావాలని కోరుకుంటే మొత్తానికి కాంగ్రెసోళ్లు వచ్చారు%8"%పెద్ద మార్పే తెచ్చారని కెటిఆర్ పేర్కొన్నారు. మొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో, కలుషిత ఆహారం తిన్న విద్యార్థి జీవితం విషాదాంతం..నిన్న కోమటిపల్లి హాస్టల్‌లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు చేసుకున్నారనే వార్తలు షాక్‌కు గురి చేశాయని పేర్కొన్నారు.



సుల్తాన్‌పూర్ జెఎన్‌టియు హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థులు బెంబేలెత్తి పోయారని మండిపడ్డారు. ఈ విషాహారం తింటే, విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు..? అని కెటిఆర్ ప్రశ్నించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు భరోసా ఎక్కడ ఉందని నిలదీశారు. కలుషిత ఆహారం వల్ల, పిల్లలు ఆడుకోవాల్సిన వయసులో ఆసుపత్రుల పాలవుతున్నారని దుయ్యబట్టారు. అస్తవ్యస్థంగా మారిన ప్రభుత్వ వ్యవస్థ వల్లే, విద్యార్థులకు ఈ అవస్థలు వచ్చాయని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరవాలని లేకపోతే భావిభారత పౌరుల నిండు ప్రాణాలకే ప్రమాదమని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కారు ఈ వైఫల్యాలను సరిచేయకపోతే ఊహించని విషాదం ముంచుకొస్తోందని కెటిఆర్ ఆగ్రహం చెందారు. **ఇకో పార్క్ పనులపై స్పందించిన కెటిఆర్** : దేశంలోనే అతిపెద్ద ఏవియరీ, అక్వేరియం, బోర్డ్ వాక్ సౌకర్యాలతో పచ్చదనం కనువిందు చేసేలా సుందరమైన ల్యాండ్ స్కేప్‌లతో బిఆర్ఎస్ సర్కారు ఇకో పార్క్ చేపట్టిందని ఎక్స్ వేదికగా కెటిఆర్ గుర్తుచేశారు. 2022 అక్టోబర్‌లో తమ ప్రభుత్వం హిమాయత్ సాగర్ లేక్ ఫ్రంట్‌లో ఇకో పార్క్ ప్రాజెక్టును చేపట్టిందని, అయితే, తాము అధికారంలో ఉన్నంతవరకు ఆ పార్క్ పనులు సవ్యంగానే సాగినప్పటికీ, గత కొంత కాలంగా సరైన మద్దతు లేక పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయినట్టు తెలిపారు. ఇకో పార్క్‌కు సంబంధిచిన ఫోటోలను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తక్షణం ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకువెళ్లేందుకు సిఎంఒ చర్యలు చేపట్టాలని కెటిఆర్ కోరారు.

# యూ ట్యూబర్ ప్రణీత్ హనుమంత్ అరెస్ట్

న్యూఢిల్లీ: సోషల్ మీడియాలో రోస్టింగ్ కామెడీ ముసుగులో తండ్రి కూతురుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ ప్రణీత్ హనుమంత్‌ను ఎట్టకేల కు బెంగళూరులో అరెస్ట్ చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బెంగళూరు కోర్టులో ప్రణీత్‌ను హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరా బాద్‌కు తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. లైవ్ చాట్ లో తన మిత్రులతో కలిసి వల్గారిటీ, డబుల్ మీనింగ్ మాటల తో ప్రణీత్ టీమ్ రెచ్చిపోయిన సంగతి విదితమే. సభ్యసమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేసిన వీరి వ్యవహారంపై హీరో సాయిధరమ్ తేజ్ తెలంగాణ ముఖ్యమం త్రితో పాటు మరి కొంత మంది ప్రముఖుల దృష్టికి సోషల్ మీడియా వేదికగా తీసుకువెళ్లారు. దీంతో సోషల్ మీడియాలో ఉన్న స్వేచ్ఛతో ప్రణీత్ గ్యాంగ్ చేస్తున్న జుగుప్సకరమైన డార్క్ కామెడీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు ప్రణీత్ తో పాటు మరో ముగ్గురి పై కేసు నమోదు చేశారు. అయితే పసి పిల్లలు అని కూడా చూడకుండా తండ్రి కూతురు బంధంపై అక్రమ బంధాలను అంటగట్టేలా కామెంట్స్ చేసిన వీరిని ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అరెస్ట్ అయిన ప్రణీత్ నుంచి పోలీసులు దర్యాప్తులో ఈ డార్క్ కామెండీ పేరుతో చెలరేగిపోతున్న సోషల్ మీడియా కేటుగాళ్ల నెట్ వర్క్ ఏ మేరకు చేధించగలరన్నదానిపైనా అందరి ఆసక్తి నెలకొంది.



## కన్నడ రాజకీయాల్లో ముడా కలకలం..
# చిక్కుల్లో సిఎం సతీమణి

మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార (ముడా ) కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య సతీమణి పార్వతితోపాటు, మరో ఇద్దరికి ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఓ సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. సిద్ధరామయ్య, అతడి సతీమణి, ఇతర అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతుండడంతో పోలీస్‌లు మళ్లీ ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదు. ముడా భూ కేటాయింపుల్లో జరిగిన అవకతవకల్లో పార్వతి హస్తం ఉందని బీజేపీ చేసిన ఆరోపణల నేపథ్యంలో తాజా ఫిర్యాదు ప్రాముఖ్యత సంతరించుకుంది. అందుకు ప్రధాన కారణం ముఖ్యమంత్రి సతీమణి పార్వతి పేరిట పంపిణీ చేసిన ప్రత్యామ్నాయ స్థలాల విలువ అసలు భూముల విలువ కంటే ఎక్కువగా ఉందన్న కారణమే. ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఈ ఆరోపణను ఖండించారు. 1998లో పార్వతి సోదరుడు మల్లికార్జున ఆమెకు ఆ భూమిని ఇచ్చారని సిద్ధ రామయ్య చెప్పే మాటలు నిజం కాదని, దానిని ఆమె సోదరుడు 2004 లో కొనుగోలు చేసి 2010లో పార్వతికి బహుమతిగా ఇచ్చారని కార్యకర్త ఆరోపించారు. దానిని వ్యవసాయ భూమి అని తప్పుడు రికార్డులు సృష్టించారన్నారు. ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మాత్రమే కాదు, ముడా పరిధిలో రూ. 4 వేల కోట్ల విలువైన అక్రమాలు చోటు చేసుకున్నాయని ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ ఆరోపించారు. ఇందులో జరిగిన అక్రమాల నిగ్గు తేలాలంటే సీబీఐతో విచారణ జరిపించాలని బీజేపీ డిమాండ్ చేసింది.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com